స్థాపితం 1925 రిజిస్టరు నెం. ■ 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 277 :: హైదరాబాద్. 9-11-1961 బుధవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

"కసవబూ కాంగో ప్రతినిధిగా వ్యవహరించజాలడు,

న్యూయార్క్, నవం 8: కాంగోసమస్యపై ఐక్యరాజ్యసమితి చర్చల్లో పాల్గొనడానికి వెళ్ళిన కాంగో అధ్యక్షుడు కసవబూ కాంగో పార్లమెంట్ అనుమతి పొందలేదు కాబట్టి ఆతనికి కాంగోప్రతినిధిగా వ్యవహరించే హక్కు లేదని కాంగో ప్రతినిధులసభ అధ్యక్షుడు జోసెఫ్ ఒకెటో హామర్షెల్డుకు కేబుల్ పంపాడు. ప్రజలు ఎన్నుకున్న లుముంబా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కాంగోలోని బెల్జియం జాతీయులు అన్నిరకాల అపమార్గాలూ త్రొక్కుతున్నట్లుకూడా ఆ కేబుల్ లో ఉంది.

తూర్పుహిమాలయాల్లో ఫేరాశిఖరారోహణ

ఖాట్మండు, నవం 8

తూర్పుహిమాలయా శిఖరాల్లో 21618 అడుగుల ఎత్తునున్న "ఫేరా శిఖరాన్ని" ఫ్రెంచి పర్వతారోహకుల బట్టు అక్టోబర్ 21వ తేదిన ఎక్కినట్లు యీరాత్రి యిక్కడికి వస్తమానం అందింది. ఈబట్టు ఇదివరకు ఫేరా శిఖరం ప్రక్కనే ఉన్న చోబుట్సా శిఖరం ఎక్కడానికి ప్రయత్నించి చివరకాప్రయత్నాన్ని విరమించుకుంది.

పాలనాలోపాలనుగురించి ఇకపై కేంద్రానికిగవర్నర్ల నివేదికలు

అధికారుల్లో నైతిక ప్రామాణ్యం అవసరమని రాష్ట్రపతి ఉద్బోధ

రాష్ట్రాల్లో రాజకీయ కలవరాల పరిస్థితులను గురించి గవర్నర్ల సమావేశంలోచర్చ

సుస్థిర ధరల విధానానికై అభ్యర్థనకూడా

న్యూఢిల్లీ, నవంబరు 8

పరిపాలనా యంత్రాంగముపట్ల ప్రజలకు విశ్వాసాన్ని కల్పించాలనీ, అధికారుల్లో నైతిక ప్రామాణ్యాన్ని పెంచాలనీ రాష్ట్రాల గవర్నర్ల సమావేశములో ప్రసంగిస్తూ నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఉద్బోధించారు.

రెండు రోజుల రాష్ట్ర గవర్నర్ల సమావేశం నేడు రాష్ట్రపతి భవన్ లో ప్రారంభమైనప్పుడు భాషావిభేదాల సమస్యనుకూడా ప్రస్తావించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ విభిన్న భాషల పట్ల ఉదారదృక్పథం సహనాభావం చూపబడాలని పేర్కొన్నట్లు తెలుస్తున్నది. అస్సాం, పంజాబ్ సమస్యలు పేర్కొంటూ ఆయన ఏ భాషనుగాని బలవంతాన ప్రవేశపెట్టి లాభం ఉండదన్నారు. సరిహద్దు ప్రదేశాల్లో నిరుద్యోగ సమస్య ఆర్థికదుస్థితులను రూపుమాపాలన్నారు.

నేటిచర్చలలో కేవలం ఆర్థికాభివృద్ధి సాధన సమీక్షింపబడి ప్రతి గవర్నరూ తన తన రాష్ట్రం సాధించిన అభివృద్ధిని పేర్కొన్నారట.

ఆహార పరిస్థితిపై కూడా చర్చలు జరిగాయి. సుస్థిరమైన ధరల విధానం ఏర్పాటు కావాలనీ తృతీయ ప్రణాళికలో యీ ధరల స్థిరీకరణ విధానము ప్రకటింపబడాలనీ గవర్నర్లుకోరారు. ఆహార మంత్రి శ్రీ పాటిల్ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ ప్రసంగించారని తెలుస్తున్నది.

నిన్న జరిగిన గవర్నర్ల లాంఛన ప్రాయ చర్చల్లో దేశంలోని కల్లోల రాజకీయ స్థితిగతుల్ని గురించి, పరిపాలనాస్థాయి అడుగంటుతున్న వాతావరణాన్నిగురించి ఆందోళన వ్యక్తపరుపబడినట్లుకూడా తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో గవర్నర్లు ఏమిచేయాలన్న ప్రశ్న ఉద్భవించింది. గవర్నరులకు విస్తృతాధికారాలిస్తూ రాజ్యాంగాన్ని నవరించడం ప్రజాస్వామ్య విరుద్ధం కాగలదన్న అభిప్రాయంకూడా వ్యక్తపరుపబడిందట. అయితే ఇకమీదట గవర్నర్లు తమ రాష్ట్రాల్లోని పరిపాలనాలోపాలను రాష్ట్రపతికి నివేదికల రూపంలో పంపి పరిష్కార మార్గాలు సూచించవచ్చునని భావించబడుతున్నది. వాటి ప్రతులు ముఖ్యమంత్రులకిస్తారు. అవసరమని తోచిన చర్యలను కేంద్రం గైకొంటుందన్న మాట.

అన్నిరాష్ట్రాలగవర్నర్లు, కాశ్మీర్ సదరెరియాసన్, హిమాచల ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ యీ సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేకాహ్వానాలపై ఉపరాష్ట్రపతి, ప్రధానిజవహర్లాల్ నెహ్రూ మంత్రి, ఆర్థిక ప్లానింగ్ శాఖల మంత్రులు, ఆహారమంత్రికూడా హాజరయ్యారు. రేపు గవర్నర్ల సమావేశములో ప్రధాని ప్రసంగిస్తారు.

ప్రాంతీయ నీటి సరఫరా బోర్డులు

సర్వాధికారాలతో నెలకొల్పబడాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ సూచన

బెంగుళూరు, నవం 8

చట్టబద్ధమైన సాంకేతిక పరిపాలనాధికారాలుగల ప్రాంతీయ నీటిసరఫరా బోర్డుల్ని ఏర్పాటు చేసి నీటి సరఫరా పారిశుద్ధ్య పథకాలకు అవి మార్కెట్ లో ఋణాల్ని సేకరించేటట్లు చూడాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. వి. కర్మార్కర్ యిక్కడ స్థానిక స్వపరిపాలన కేంద్ర కౌన్సిల్ ఆరవ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

మైసూరు ముఖ్య మంత్రి శ్రీ బెట్టి అధ్యక్షత వహించిన యీ సమావేశములో రాష్ట్రాల స్థానిక స్వపరిపాలనా మంత్రులు, ప్లానింగ్ కమీషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో నీటి సరఫరా, పారిశుద్ధ్య పథకాలకు రు. 80 కోట్లు కేటాయించబడినవని ఆయనన్నారు. గ్రామీణ నీటిసరఫరా పథకాలకై ప్రస్తుత ప్రణాళికలో చేపట్టిన పనుల్ని పూర్తిచేయడానికి రు. 2 కోట్లు అందులో చేరిఉన్నవి.

నదీజలాల్ని తిరిగి కేటాయించాలనే మైసూరు వాదం

ఇటీవల తలెత్తినదేననీ, వారి పూర్వ వైఖరికి భిన్నమనీ శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాద్, నవం 8

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కోయనా నదిజలాలను యింకా ఎక్కువగా పశ్చిమానికి—అరేబియా సముద్రానికి తరలించి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయాలనే ప్రతిపాదనవలన కృష్ణానదీ ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యాలు తగ్గి ఫలితంగా ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. ఆ మళ్లింపువలన ముందుగా మైసూరుకు నష్టం కల్గుతుందన్నారు.

అంతర రాష్ట్రీయ నదీజలాల పంపిణీ విషయమై మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ చెన్నబసప్ప యిటీవల వెలిబుచ్చిన అభిప్రాయంపై వ్యాఖ్యానిస్తూ కోయనా జలాల్ని విద్యుచ్ఛక్తికై మళ్లిస్తున్న సందర్భంలో ఆయన మిన్నకుండటం ఆశ్చర్యంగా ఉందని శ్రీ అల్లూరి అన్నారు.

కృష్ణానదిపై నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని జ్ఞానవలేదని స్పష్టం చేసినందుకు శ్రీ చెన్నబసప్పకు శ్రీ అల్లూరి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనలా అన్నట్లు ముందుగా పత్రికల్లో వార్తలు రావడం పాఠకులకు విదితమే.

సంయుక్త మైసూరు, ఆంధ్రప్రదేశ్ లమధ్య 1957 జూన్ 5న జరిగిన అంతరరాష్ట్రీయ ఉన్నత స్థాయి సమావేశంలోని కొన్ని అంశాల్ని శ్రీ అల్లూరి వివరించారు. ఆ సమావేశంలో తుంగభద్రకు సంబంధించిన అన్ని అంశాలూ చర్చకు వచ్చాయి. కృష్ణానదీ జలాల పంపిణీపై 1951 ఒప్పందానికి మైసూరు అంతగా అభ్యంతరం చెప్పలేదు.

తుంగభద్ర రిజర్వాయర్ నీటిని 1951 ప్లానింగ్ కమీషన్ అవార్డు ప్రకారం పూర్వ హైదరాబాద్, అవిభక్త మద్రాసు ప్రభుత్వాలు నిర్దేశించిన విధంగా వినియోగించుకోవాలని కూడ 1957 లో అంగీకరించబడింది. మైసూరు దానికి తీవ్ర అభ్యంతరాన్ని పెట్టలేదు. 1951 ఒప్పందాన్ని పూర్తిగా ప్రతిఘటించాలనే భావం యిటీవల తలెత్తినదే.

1951 లో మైసూరు పూర్తిగా తుంగభద్ర ఎగువ ముఖం పట్లే దృష్టిని కేంద్రీకరించినదని శ్రీ అల్లూరి అన్నారు. 1951 విస్తృత ఒప్పందంలో మైసూరు హక్కులకే మీ భంగం కలగలేదని ఆయనన్నారు.

మైసూరు 1951 ఒప్పందం ప్రాతిపదికపై వ్యవహరించినదనీ దానిని కాదనలేదనీ ఆయనన్నారు. 1951 ఒప్పందం వివిధ రాష్ట్రాలలోని సేద్యార్హమైన భూమిని పరిగణనకు తీసుకొన్నదని ఆయన వివరించారు.

సబ్-ఇనస్పెక్టర్ దుష్ప్రవర్తన

ఆరోగ్య, వైద్య ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, నవం 8

ఒక పోలీస్ సబ్-ఇన్స్పెక్టర్ ఉస్మానియా ఆసుపత్రి ఆవరణలోకి ప్రవేశించి ఒక కామాటిని కొట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య ఉద్యోగుల (ఉస్మానియా ఆసుపత్రి శాఖ) సంఘము నిన్న సమావేశమై అతని చర్యనునిరసిస్తూ తీర్మానించింది. ఉస్మానియా శాఖ సంఘాధ్యక్షులు శ్రీ ఆర్. విజయం అధ్యక్షత వహించిన యీసభలో శ్రీ టి. అంజయ్య (ఎం,ఎల్.ఏ) తదితరులు గూడ మాట్లాడారు.

అంబర్ పేట్ పోలీస్ సబ్-ఇనస్పెక్టర్ ప్రభాకర్ రావు అక్టోబర్ 31న రాత్రివేళ వైద్యశాల ఆవరణలోనికి ప్రవేశించి తూర్పుగేట్ దగ్గర విద్యుత్తు లైట్లతో యేమో చేయుచుండ అది చూచిన కామాటి ముత్యాలు ఆక్షేపణ తెలుప అతడు సమీప పోలీస్ స్టేషన్ నుండి యిద్దరు జవానుల సహాయంపొంది కామాటిని కొట్టి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళాడని పైతీర్మానములో యుంది.

పైవిషయంలో విచారించి తగు చర్య తీసుకొనుటకై పోలీస్ సూపరింటెండెంట్ ను తదితరులు అధికారులను కోరనైనది.

శ్రీ అంజయ్య, శ్రీ కానిక్, శ్రీ విజయం హోంమంత్రి శ్రీ ఎమ్. నరసింగరావును కలిసి సబ్-ఇనస్పెక్టర్ పై విచారణజరిపి తగుచర్య తీసుకోవాలని కోరారు.

అమెరికా అధ్యక్ష ఎన్నిక: 70 శాతం పోలింగు

న్యూయార్క్, నవంబరు 8

వచ్చే నాల్గేళ్ళలో అమెరికాకు తద్వారా పాశ్చాత్య ప్రపంచానికి నాయకత్వము వహించగల వ్యక్తి రిపబ్లికు అభ్యర్థి నిక్సన్ లేదా డెమోక్రాటికు అభ్యర్థి కెన్నెడీయా తేల్చేందుకు యీవేళ అమెరికా ప్రజలు అత్యుత్సాహముతో అధ్యక్ష ఎన్నికలో పాల్గొన్నారు.

ఈ అధ్యక్ష ఎన్నికకై నేడు జరిగిన పోలింగ్ లో 65-70శాతం మంది ఓటు చేశారని అంచనా వేయబడుచున్నది.

ఒక వారం రోజుల క్రితంవరకూ కెన్నెడీకే విజయావకాశాలున్నాయని అందరూ భావించారు; అయితే గత వారంరోజులలో నిక్సన్ తీవ్రంగా ప్రచారం జరిపినందున పరిస్థితి ఏమైనా మారుతుందా అన్నది ఇంకా ఎవ్వరూ తేల్చజాలకున్నారు కూడా.

ఈసారి అధ్యక్ష అభ్యర్థిగా నిలబడడానికి రాజ్యాంగరీత్యా వీలులేని బసెన్ హోవర్ తన ఓటును తన సొంత స్థలం గెట్టిస్ బర్గులో వేసి వాషింగ్ టన్ వచ్చాడు. ఎవరికి వేశారన్న ప్రశ్నకాయన సూటిసమాధానము ఏమీ చెప్పలేదు. నియమం ప్రకారం అధ్యక్షుడుగా ఉన్నవ్యక్తియే మొట్టమొదటి ఓటు వేయాలి.

కెన్నెడీ బాస్టన్ లో తన ఓటు వేసి తనకుటుంబస్థలం హానిస్ కు వెళ్ళాడు. నిక్సన్ కూడా తనస్వస్థలంవిట్టియర్ లో ఓటువేసి లాస్ ఏంజలెస్ కు వెళ్ళాడు

ఓటింగ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 లకు ప్రారంభమయి రాత్రి 9 కి ముగిసింది.

లే-పూంచ్ లలో జనాభాలెక్కలు

న్యూఢిల్లీ, నవం 8

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో జి. బసోలీ తాలూకాలోనూ, పూంచ్ జిల్లాలోనూ మంచాలమంచు ప్రాంతాలలో జనాభాలెక్కల సేకరణ పూర్తయింది. వాటిప్రకారం అక్కడి జన సంఖ్య 1,02,681.

ఈ మూడు ప్రాంతాలలోనూ పురుషులకంటే స్త్రీసంఖ్య తక్కువ. పురుషులు 53,928 మందికాగా స్త్రీలు 49,752 మంది స్త్రీలలో 374 మంది మాత్రమే చదువుకున్నవారు. పురుషులలో అక్షరాస్యులు 6,511 మంది.

ప్రాంతాలవారీగా జనాభా వివరాలివి:- బసోలీతాలూకా- 16,418 (పురుషులు 8,792 మంది. స్త్రీలు -7,826 మంది)., లే తాలూకా

(వివరపేజీ చూడుడు)

"ప్రభుత్వం స్థాపించదలచిన పైఎస్టేట్లు ప్రభుత్వ, పారిశ్రామికుల సమష్టి యాజమాన్యం క్రింద స్థాపింపబడతాయి. భూమిని సేకరించుట; నీటివసతి. విద్యుచ్ఛక్తివసతి కలిగించుట; రోడ్లనిర్మించుట మొదలగు విషయాలను ప్రభుత్వంచూస్తుంది. పథకప్రకారం ఫ్యాక్టరీ భవన నిర్మాణం సారిశ్రామికులు పూర్తిచేయాలి. భవన నిర్మాణము, యితర పరికరాల కగు ఖర్చులకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికసంఘం పారిశ్రామికులకు అప్పు సౌకర్యం కలిగిస్తుంది. పారిశ్రామికుల నుంచి యిప్పటికే ప్రభుత్వమునకు అభ్యర్థనలు పెక్కు వచ్చాయి. ప్రస్తుతం 10చోట్ల ఎస్టేట్ల నిర్వహణకై పని చురుకుగా సాగుచున్నది. 25 గురు పారిశ్రామికులనుండి శాఖలు స్థాపించునట్లు సంసిద్ధత ప్రకటించబడినట్లయితే హైదరాబాద్ లో గూడ అట్టి ఎస్టేటు ఒకటి స్థాపింపబడ గలదు" అని శ్రీ రామమూర్తి అన్నారు.

స్పెయిన్, పోర్చుగల్ ల వలస స్థావరాలు

స్వయం నిర్ణయాధికారం లేని ప్రాంతాలుగా పేర్కొంటూ జనరల్ అసెంబ్లీ ముందు 8 దేశాల తీర్మానం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 8

గోవాతోసహా స్పెయిన్, పోర్చుగల్ లకు విదేశాలలోగల 18 స్థావరాలను స్వయం నిర్ణయాధికారంలేని ప్రాంతాలుగా పేర్కొంటూ మరో ఏడు ఆఫ్రో ఏషియా దేశాలతోబాటు భారత దేశము సమితి జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ ప్రాంత ప్రజలు ప్రజాస్వామ్య రాజకీయ కార్యకలాపాలకు అవసరమైన విధంగా పూర్తి స్వాతంత్ర్యాన్ని అనుభవించేటట్లు చూడాలని ఈవలస రాజ్యాధిపతుల్ని ముసాయిదా తీర్మానము కోరుతున్నది. తద్వారా ఆ ప్రజలుస్వాతంత్ర్యాన్ని పొందగలరు.

సమితి చార్టర్ లోని 78వ ఆర్టికిల్ క్రింద యీ ప్రాంతాలనుండి సమాచారాన్ని పొందాలనీ, యీవిషయంలో జాప్యము కూడదనీ ఆ తీర్మానములో పేర్కొన్నది.

ఈ తీర్మానముపై భారత ప్రతినిధి వర్గము నాయకుడు శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ప్రసంగిస్తారని తెలుస్తున్నది. భారత దేశముగాక ఘానా, గినియా, ఇరాక్, సిలోన్, సైప్రస్, జోర్డాన్, అరబ్ రిపబ్లిక్ లు తీర్మానానికి నోటీసు యిచ్చినవి.

అందులో పేర్కొనబడిన 18వలస ప్రాంతాలలో 6 స్పెయిన్ క్రింద, 12 పోర్చుగల్ క్రింద ఉన్నవి.

బియ్యం, గోధుమ ధరలుతగ్గుముఖం

గతనాల్గేళ్లుగా ఇపుడున్నంత తగ్గుస్థాయిలేదని నిపుణుల భావన

న్యూఢిల్లీ, నవంబరు 8

దేశమంతటా బియ్యం బోకు ధరలు తగ్గుముఖంలోఉన్నాయి. గోధుమ ధరలు కూడా తగ్గుదలను సూచిస్తున్నాయి.

బియ్యం ధరలు యీనాడున్నంత తగ్గుస్థాయిలో గత నాల్గేళ్ళలోనూ ఎన్నడూలేదని కేంద్రాహార మంత్రాంగశాఖ అధికారులు తెలుపుతున్నారు. అఖిల భారత స్థాయిని ధరల సూచీ సంఖ్య యిప్పుడు 106.8 మాత్రమే ఉంది. గత యేడాది ఇదే సమయంలో యీ సూచీసంఖ్య 111.9 ఉండినది. 1953 లో యీ సంఖ్య 112.7 వరకు కూడా ఉంది.

ఈ ధరలతగ్గుదల వర్షాభావ పరిస్థితిని వరదల ప్రమాదాన్ని ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలో కూడా కనిపిస్తున్నదనీ యు.పి, పశ్చిమ బెంగాల్ లలోకూడా బియ్యం ధరలు తగ్గుతున్నాయనీ కేంద్రాహార మంత్రిత్వశాఖ నిపుణులు చెప్పారు.

బస్సు ప్రమాదంలో 7 గురికి గాయాలు

బందరు, నవం 8

స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారి బందరు - విజయవాడ బస్సు ఈడ్పుగల్లువద్ద మరో బస్సును తప్పుకోబోయి ప్రక్క-బురదగుంటలో కూరుకుపోయి బోల్తాపడిన ఫలితంగా 5 గురు ప్రయాణీకులకు, కండక్టరు, డ్రైవర్లకు గాయాలు తగిలాయి. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు.

(స్వ)

వర్షాలకు ఇండ్లు కూలి ఆర్గురి మృతి

మద్రాసు రాష్ట్రంలో పరిస్థితి

మధురై, నవం 8

నల్గురు స్త్రీలతోసహా ఆర్గురు అధిక వర్షాలకు యిండ్లుకూలి మరణించారు. తిరునల్వేలి, రామ్నాడ్ జిల్లాలలో గత మూడురోజులలో అనేక యిండ్లు కూలిపోయినవి. ఈ సందర్భంగా నలుగురు తీవ్రంగా గాయపడినారు.

ఒక సినీమా చూడడానికై శనివారం రామ్నాడ్ వచ్చిన ఆర్గురు ఒక గోదాములో తల దాచుకొంటుండగా ఆగోదాము కూలిపోయింది. 16 సంవత్సరాల బాలిక, 10 సంవత్సరాల బాలుడు వెంటనే చనిపోయారు, మరోయిద్దరు స్త్రీలను తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేర్చారు.

కుట్టలమకురిచి పట్టణంలో తన యింట నిద్రిస్తున్న ఒక స్త్రీ గోడకూలి చనిపోయింది. ఆమె భర్తకు తీవ్రగాయాలు తగలగా ఆసుపత్రిలో చేర్చారు. ఒక పాఠశాల భవనం కూలిపాలయింకొట్టయ్ లో ఒక కార్మికుడు చనిపోయాడు మధురైలో ఒక గోడ కూలి యిద్దరు గాయపడినారు

మధురై, రామ్నాడ్, తిరునల్వేలి, కన్యాకుమారి జిల్లాలలో గత వారం రోజులుగా కురిసిన అధిక వర్షాలకు ఎంతోనష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

వైగైనది పొంగి ప్రవహిస్తున్నది. కొన్నిచోట్ల కట్టలుతెగి నీరు ఆ సమీప ప్రాంతాన్ని ముంచివేసింది. పంటలకు చాలనష్టం సంభవించినదని భావించబడుతున్నది.

నీలగిరి కొండలలో కూడ అధిక వర్షాలకు శీఘ్ర నష్టాలు కలిగినట్లు కోయంబత్తూరు నుండి అందిన వార్త వలన తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షపదవికై శ్రీపళ్ళంరాజు షరతులు

న్యాయమైన వేతని అధికారవర్గ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, నవం 7

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించుటకు అటవీశాఖమంత్రి శ్రీ పళ్ళంరాజు విధించిన షరతులు న్యాయంగా యున్నవని నేడు అధికారవర్గ ప్రతినిధి ఒకరన్నారు.

కాంగ్రెస్ లోని విభేదాలను తొలగించి సంస్థను పటిష్ఠం చేయుటకు యూనిటీఫ్రంట్ రద్దు అవసరమనీ, సంస్థను నిర్వహించుటకు కార్యవర్గనిర్మాణంలో తనకు స్వేచ్ఛ ఉండాలనీ శ్రీ పళ్ళంరాజు కోరుట సమంజసంగాయుందని వారన్నారు. "ఇరు పక్షాలకు నచ్చినవారు అటవీ శాఖా మాత్యులు వారియందు అధికార పక్షం పూర్తి విశ్వాసంకలిగి కార్యవర్గనిర్మాణస్వేచ్ఛ నివ్వగలదు. ఫ్రంట్ వారు గూడ అలాగే చేయాలి. శ్రీప్రకాశంకాలం నుంచి కార్యవర్గ నిర్మాణం అధ్యక్షుని యిష్టానుసారం జరిగింది. యిపుడు గూడ అట్టి స్వేచ్ఛ పళ్ళంరాజు గారికి ఇవ్వాలి" అని గూడ వారన్నారు.

ప్రభుత్వ సహాయముతో ప్రైవేట్ పారిశ్రామిక ఎస్టేట్లు

తగు ప్రోత్సాహం లభించిన హైద్రాబాదులోగూడ స్థాపన

హైదరాబాదు, నవం 8

ప్రభుత్వ సహాయంతో ప్రైవేట్ రంగంలో పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పుటకు రాష్ట్రంలోగల అవకాశాలను, అవి పనిచేయు విధానమునునేడు హైద్రాబాద్ లో జరిగిన పారిశ్రామికులసమావేశంలో పారిశ్రామికఎస్టేట్ యినీస్ శ్రీ జె. శ్రీరామమూర్తి (సనత్ నగర్) వ్యక్తపరచారు.

భారతీయునితోకలసి పనిచేయ నిరాకరణ

షెఫీల్డు ఇంజనీర్ల సంఘ విచిత్ర వైఖరి

షెఫీల్డు, నవం 8

ఇంగ్లండ్ లోని షెఫీల్డు కార్పొరేషన్ ట్రాన్సుపోర్టు ఇంజనీర్లు ఒక భారతీయుడు ఫిట్టర్ గా తమతో చేరడాన్ని వ్యతిరేకించారు.

అతడు ఆంగ్లోఇండియన్, పూర్తి అర్హతలుగలవాడు గత రెండేండ్లుగా ఇంజనీరింగ్ యూనియన్ లో సభ్యుడుగా ఉన్నాడు. ఆయూనియన్ అతనిని నిరసించాలని విజ్ఞప్తిచేసినా 61-7 ఓట్లతో నిరాకరించడంజరిగింది.

ఇండియా-పాకిస్తాన్ మధ్యగల వివాదాలు

అరబ్ దేశీయులుతమను బలపర్చనందుకు పాక్ ప్రజలు అసంతృప్తి చెందారని అయూబ్

కైరో, నవంబరు 8

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ 1956 సూయజ్ వివాదంలో పాకిస్తాన్ వైఖరి అరబ్ ప్రజలకు ఆశాభంగంగాఉన్నట్లే భారత పాకిస్తాన్ ల మధ్యగల వివాదాంశాల విషయమై ఇస్లాం దేశాలన్నిర్లిప్త వైఖరికి తమ దేశప్రజలు చాల ఆశాభంగం చెందారన్నారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ భారత దేశంనుండి త్రివమైన ఒత్తిడిలోనపడుతున్నదని ఆయనన్నారు. అయినా శాంతియుత పద్ధతిలో యీ సమస్యను పరిష్కరించు కోవాలని తాము ప్రయత్నిస్తున్నామన్నారు.

తాను పాకిస్తాన్ సర్వసేనానిగా ఉనప్పుడు అప్పటి తమ ప్రభుత్వ సూయజ్ విధానాన్ని వ్యతిరేకించానన్నారు.

ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా అరబ్ లను పాకిస్తాన్ ఎప్పుడూ సమర్థించలేదని ఆయనన్నారు.

అరబ్ దేశాలవారు తమ తమ విభేదాల్ని విస్మరించి తమ దేశాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు.

మహోన్నత పనితనంకోసం

శక్తి

ప్రతి పారిశ్రామిక, వ్యాపసాయిక అవసరాలకోసం జ్యోతి ఎలక్ట్రిక్ మోటర్ వుంది. వివిధ రకములు లభించును. సమమైన, నిలువైన, స్క్విరెల్ కేజ్, స్లిప్‌రింగ్, సాధారణ డెస్సైల్ అవసరానికి, గట్టి మరియు బోలు షాఫ్ట్ రకములు

1000 H. P. వరకు రేటింగులు.

భారీ పరిశ్రమలు వారి పెద్ద ఎలక్ట్రిక్ మోటర్ల అవసరాలకు జ్యోతినే ఎన్నుకొంటారు.

—ఇదొక జ్యోతి ప్రత్యేకత.

Quality is our Creed



జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా-3

బ్రాంచి ఆఫీసు:-
69-C. రాష్ట్రపతిరోడ్, బిగ్స్‌వే, సికింద్రాబాద్.

JY 240 TEL EVEREST

డిస్ట్రిబ్యూటర్లు:-
మెసర్స్:- ఇండియన్ కమర్షియల్ కంపెని, ప్రయివేట్ లిమిటెడ్,
కర్బలా మైదాన్, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 747.4
సబ్ ఆఫీసు: రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 65215.

నీ వయస్సు
37 సంవత్సరములకు వచ్చినదా?

మీరు ఎప్పటివరకు దగ్గరినుండి చిన్న అక్షరములనుచదువజాలరా? మీరు రాత్రిళ్ళు చదువు సందర్భమున రెండు మూడు నెలకంట్లకొగకు పంక్తులు అగుపడకుండ కాగలవా లేక పఠించునపుడు తలనొప్పి లేక తలభారము అనిపించునా? పనిచేయుటలో శ్రమ అనిపించునా? సూదిలో దారము ఎక్కించ జాలుదురా? బియ్యము ఇతర ధాన్యములలోని రాళ్ళను ఏరుటలో కష్టమనిపించునా?

ఒక వేళ ఇట్లయిన

ఇదే తగుసమయము మీరు మీ కండ్ల పరీక్ష చేయించుకొని మీ కనువగు కంటిజోడు చేయించుకొనుడు మీ కంటి అద్దములు ఎన్నిక చేయుటలో అనుభవముగల కంటి పరీక్ష నిపుణుడు కావలెను. కావున నేడే రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా కుశలురు.

డాక్టర్ లుఖ్మాన్
గారితో ఈ క్రింది అడ్రసువై సంప్రదించండి.
(మేనేజర్ షోరూం మరియు కార్ఖానా)
"జనతా ఆప్టీషియన్"
నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.
ఫోన్: 5141

స్త్రీలకు పర్దాపర్వాటు కలదు
కంటిజోడు కొనుటకు వచ్చు వారికే ఫీసు తీసికొనబడదు.

'నేచేయు భారత యుద్ధానికి రంగాజీ ఆయుధం'

విజయవాడలో రాజాజీ ప్రసంగం

విజయవాడ, నవంబర్ 8

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ సంస్థగా కొనసాగాలంటే నిర్మాణంలో మార్పు రావలసి యుంటుందని రోటరిక్లబ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వర్ల్డు అఫేర్స్ సమిష్టిగా నేర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

ప్రపంచంలో నేడు మాంద్య వాతావరణ మున్నప్పటికీ చీకటి తర్వాత వెల్తురు వచ్చినట్లు భవిష్యత్తు ఆశాజనకంగా యుంటుందనీ, యిప్పటి ప్రపంచ వాతావరణం వివిధదేశాల నాయకులకు వివేకం కలిగిస్తుందనీ, వారు శాంతి నెలకొల్పగలరనీ శ్రీ రాజాజీ చెప్పారు.

"రాయబారాల వలన శాంతి నెలకొనదు. శాంతికి భగ్నకరమైన చిహ్నాలతో పోరాలి. మనదేశీయుల మనస్తత్వాలుగూడ యితర దేశాలందలి తిరుగుబాటు దారుల మనస్తత్వాల వంటివి. మన సరిహద్దుపై ఒక చిన్న సంఘటన జరిగిందంటే మనం బహుశా అశక్తతవల్ల మన నమ్మకాలోల్పోతాం. ప్రతి విషయాన్ని మనం సావకాశంగా ఆలోచించి ప్రపంచశాంతిని నెలకొల్పుటకు దోహదం చేయాలి" అని శ్రీ రాజాజీ హితవు చెప్పారు.

నేను యుద్ధరంగానికి వెళ్ళునపుడు (స్వతంత్ర స్థాపించునపుడు) పోరాడుటకు నాతో ఆయుధమే లేదని గ్రహించా కాని దారిలోనే ఆయుధాన్ని పొందగలిగాను. ఆ ఆయుధమే శ్రీ రంగా. నేడు ఆ ఆయుధపూజ జరుగుతుంటే యెందరో ప్రజలు ఆశీర్వదిస్తున్నందుకు నాకెంతో సంతోషముగా యుంది. ఈ ఆయుధంతో నేను తప్పక శత్రు శిరచ్ఛేదం చేయగలనని పట్టిపూర్తి ఉత్సవ సమావేశములో మాట్లాడుచు శ్రీ రాజగోపాలాచారి రంగాగారిని ఆశీర్వదించారు.

కరీంనగరం గీత పారిశ్రామిక సంఘంపైదాడి

ఒకరికి కత్తిపోట్లు, ఇద్దరు అరెస్టు

కరీంనగరం, నవం 8

కరీంనగరం గీత పారిశ్రామిక సంఘ కార్యాలయంపై 2 వ తేదీ సాయంత్రం 10 మందితో గూడిన ఒక మూక దాడిచేసి అందులోని ఉద్యోగి శ్రీ మజాద్‌ను కత్తులతో పొడిచారు.

కరీంనగరం పేటి నుండి ఒకరు తెచ్చిన కల్లును అటకాయించటంతో యీ గలభా ప్రారంభమైంది. సాయంత్రము కాగానే ఒక మూక సంఘ కార్యాలయంలో కొరబడి ధాన్యానికి పూనుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న కత్తులతో మజాద్ అనే గీతకారిని గాయపరిచి పరారైరి.

తరువాత పోలీసు విచారించి, గాయపడిన అతన్ని ప్రభుత్వ వైద్యశాలకు పంపించి, ఇద్దరిని కస్టడీలోకి తీసుకొని విచారణ ప్రారంభించారు.

కార్వరి సం॥ కార్తిక బహు పక్షి రా 9-20 పునర్వసు రా 9-40 ఉ వ 8-10 మొ: 9-53 వరకు (శాలివాహన శకము: 18-8-1882) 1960 నవంబరు 9 బుధవారము

"శౌర్యము సత్యంబును సత్కార్య జ్ఞానమును భక్తి తాత్పర్యము గాంభీర్యముఁ గలిగినఁ గురుకులవర్య కులంబేల సిరికివాఁడుక్తుఁడగున్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 9

బుధవారము

కాంగ్రెస్‌లో గ్రూపుతత్వము

భోపాల్ నగరములో నొక బహిరంగసభయందు ప్రసంగించుచు ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు యీనాడు కాంగ్రెసులో దినదినము అతిశయించుచున్న గ్రూపు తత్వములను, ముఠాబందీలనుగూర్చి విపులముగా ప్రస్తావించి వెల్లడి చేసిన అభిప్రాయాలు గమనించదగియున్నవి. కాంగ్రెస్‌వాదులకు యీ ప్రసంగము జ్ఞానోదయము కలిగించవలసి యుండును. త్యాగానికి పర్యాయపదముగా నుండి, దేశములో ఉజ్వలమైన చరిత్ర నిర్మాణము గావించి, పరదేశ పరిపాలననుండి జాతికి విమోచనము కలిగించి, నైతిక విలువలకు ప్రాధాన్యమునిచ్చి మహత్తరమైన కృషి గావించిన జాతీయ సంస్థ కాంగ్రెస్. ఉత్తమ పురుషుడైన గాంధీమహర్షి నాయకత్వమున కాంగ్రెస్ సంస్థ దేశానికి నాయకత్వము వహించినది. ఈ సంస్థ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వంటి మహానుభావులు తమ సర్వస్వము అర్పించియున్నారు. ఈ సంగతులనుస్మరించినప్పుడు కాంగ్రెస్ సంస్థలో యీనాడు తలయెత్తి విజృంభించుచున్న కక్షుల ప్రభావము అత్యంత సంతాపకరముగా కనుపించుచున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును. కావుననే సుమారొక అర్ధశతాబ్దమునకుపైగా యీ సంస్థ అభివృద్ధి కారణభూతులైన శ్రీ నెహ్రూ తమ విచారమును బహిరంగముగా ప్రకటించియున్నారు.

గడచిన కొన్ని నెలలలో కాంగ్రెస్ సంస్థలో ఉత్పన్నమైన శక్తులను దృష్టిలో నుంచుకొనియే శ్రీ నెహ్రూ యీ ప్రసంగము గావించినట్లు వారే స్వయముగా చెప్పియున్నారు. ఈ శక్తులు ఉత్పన్నమగుటకు కారణమొక్కటియే కనుపించుచున్నది. ఆ కారణమే అధికార దాహము. పదవులు దొరకని వారు ముఠాలుగట్టి అధికారమునపై పెనగులాడు ప్రయత్నాలు మాతృ సంస్థకు అత్యంత హానికరములను సత్యము చాలఅలక్ష్యముగనైనప్పటికిని కాంగ్రెస్‌వారులు గమనించవలయుదురు. 1947 సంవత్సరములో రాను న్న సాధారణ యెన్నికలలో తమ తమ పరాలకు అత్యధిక స్థానాలు లభించవలెనను ప్రయత్నము యీ ముఠాల వెనుక స్పష్టముగా కనుపించుచున్నది. పదవుల కొరకు జరుగుచున్న యీ పెనగులాటలు సంస్థను బలహీనపరచి, క్రమశిక్షణను సడలించి, అవాంఛనీయమైన పరిణామాలకు దారి దీయుచున్నవి. సకాలములో యీ పరిణామాలను అరికట్టకపోయినచో కలుగగల హానిని తలచుకొన్నప్పుడు దేశ భవిష్యత్తు అంధకారముగా గోచరించుచున్నది. కాంగ్రెస్ సంస్థలో ముఠాలు బయలుదేరి పరస్పరము పెనగులాడుచు ఒకరినొకరు అంతరింపజేయు ప్రయత్నముయొక్క ఫలితము సంస్థకు నష్టదాయకమై దాని అస్తిత్వమునకే ముప్పు కలిగించు ప్రమాదమును గోచరింపజేయుచున్నది. కావుననే శ్రీ నెహ్రూ యీ ముఠాబందీలు, పదవుల కొరకు పెనగులాటలు యికనైనను అంతరించకపోయినచో, కాంగ్రెస్‌ను రద్దుపరచుటయే బాగుండగలదనికూడ ఉద్ఘాటించవలసివచ్చినది. కొన్ని సంవత్సరాల క్రింద స్వయముగా గాంధీజి యిటువంటి ఉద్ఘాటననే చేసియుండిరి. మొత్తముమీద కాంగ్రెస్‌వాదులు ఆత్మ పరిశీలన గావించుకొని, గ్రూపు తత్వాలను వదలిపెట్టి,పదవుల వ్యామోహమును విడిచిపెట్టి, దేశశ్రేయస్సునే ప్రధానముగా భావించి ముందడుగు వేయవలసిన తరుణము ఆసన్నమైనది. కాంగ్రెస్ వాదులను యీనాడు ఒక అగ్ని పరీక్ష యెదుర్కొనుచున్నది. ఈ పరీక్షలో వారు సాధించు విజయముమీదనే సంస్థ భవిష్యత్తు ఆధారపడియున్నది.

ఈ నాడు దేశమునుండి దరిద్రమును, అనారోగ్యమును, అవిద్యను తొలగించు బ్రహ్మాండమైన ప్రయత్నములో మనము నిమగ్నులమై యున్నాము. సుస్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు గట్టి పునాదులను నిర్మించవలసిన గురుతరమైన బాధ్యత యీనాడు మనమీద కలదు. అంతఃకలహాలతో కాలయాపనము చేయగల స్థితిలో మనము లేము. ప్రపంచములోని దేశాలన్నియును తమ దృష్టిని మన దేశములో జరుగుచున్న కార్యకలాపాలమీద కేంద్రీకరించియున్నవి. కాంగ్రెస్ ఒక్కటే యీనాడు అఖిలభారత స్థాయి కలిగిన రాజకీయ సంస్థ. ఈ సంస్థకు చెందినవారందరికిదను గురుతరమైన బాధ్యతలు కలవు. ఈ బాధ్యతలను గమనించి కాంగ్రెస్ వాదులు కర్తవ్యపరాయణులు కావలసియుండును.

మున్సిపలు మజ్దూర్‌ల సమ్మె నిర్ణయం

త్వరలో సమ్మె నోటీసు అందచేయ బడగలదట

హైద్రాబాద్, నవంబర్ 8

23 వ తేదీనగాని లేక ఆ తర్వాతగాని సమ్మెను కాలనిర్ణయం లేకుండా ప్రారంభించుటకై మున్సిపల్ కార్పొరేషన్‌కు సమ్మెనోటీసును అందచేయ మున్సిపల్ మజ్దూర్ సభ నిర్ణయించినది

మున్సిపల్ ఉద్యోగుల తిరిగి వర్గీకరించాలని సీనియారిటీ ప్రాతిపదికపై ప్రమోషన్‌ల ఇవ్వాలని క్రింది తరగతి ఉద్యోగులకు రెగ్యులర్ ఇవ్వాలని గృహవసతిని చూపాలని పేర్కొనుటి సిఫారసుల అమలుపరచాలని మున్సిపల్ మజ్దూర్ సభ కోరుతున్నది.

సమీకృత మున్సిపల్ శాసనం

త్వరలో ఆమోదింప చేయాలని రాష్ట్రప్రభుత్వానికి అభ్యర్థన

హైద్రాబాద్, నవం 8

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలను వర్తింప చేసేందుకుయి సమీకృత మున్సిపల్ శాసనాన్ని త్వరలో ఆమోదింప చేయవలెనని ఆంధ్ర మున్సిపల్ చైర్మెన్‌ల చేంబర్ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరనది

మున్సిపల్ కౌన్సిలర్‌ల మితి 3 సంవత్సరాలనుండి 5 కాలపరిమితి 4 సంవత్సరాలకు పెంచవలెనని ఒక తీర్మానం లో ఈ కార్యవర్గంకోరింది. 3వగ్రేడు కమిషనర్ల ప్రతిపత్తిని గజిటెడుస్థాయికి పెంపొందించాలని ఆ కార్యక్రమం చినది. మున్సిపల్ ప్రాంతాలలోని పట్టా భూములపై ప్రభుత్వం భూమిశిస్తును విధించరాదని అందువల్ల పన్ను రెండు మూరు వేయడం పెరగి పోగలదని సూచించినది.

మూడవగ్రేడు మున్సిపాలిటీల గుర్తింపులుగా చేసి వానికయి మున్సిపల్ ఇంజనీర్ల నియమించాలని ఇందువల్ల పనులు త్వరితంగా అమలుపరచుటకు అవకాశం ఏర్పడగలదని ప్రభుత్వాన్ని కోరినది

ప్రతి గ్రామంలోనూ ఒక పాఠశాల

విద్యార్థులలో జాతీయచైతన్యం పెంపొందించాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రుల మహాసభ సిఫార్సులు

న్యూఢిల్లీ, నవంబర్ 8

రాష్ట్రవిద్యాశాఖామంత్రులు ఇక్కడ సమావేశమై నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడము, పాఠశాలోపాధ్యాయుల జీతాలు పెంచడం, విద్యార్థులలో జాతీయ చైతన్యం పెంపొందించడం, హిందీ భాషా ప్రచారం - వీటికి సంబంధించి ముఖ్యమైన సిఫార్సులు చేశారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్. శ్రీమాలి అధ్యక్షత క్రింద రెండురోజులపాటు జరిగిన యీసమావేశం ఆఖరయింది. ప్రాథమిక విద్యా సౌకర్యాల కల్పనకు సంబంధించి రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశాన్ని అమలు జరిపేందుకు అత్యధిక ప్రాధాన్యము యివ్వాలని యీ సమావేశం అంగీకరించింది.

విద్యార్థులలో జాతీయ చైతన్యం పెంపొందించే విషయాన్ని గురించి పరిశీలన జరిపి, తగు సిఫార్సులు చేసేందుకు ఉన్నతాధికారాలుగల ప్రవీణుల సంఘాన్ని నియమించాలని రాష్ట్రమంత్రులు నిర్ణయించారు.

అన్ని రాష్ట్రాలలో ప్రాథమికోపాధ్యాయులకు చెన్నరాష్ట్రంలో వలెనే ప్రావిడెంటు ఫండు, బీమా, పింఛను- యీ మూడు లాభాలుగల పథకాన్ని ప్రవేశపెట్టాలనీ, ప్రాథమికోపాధ్యాయుల పిల్లలకు వైస్రాయులు దళ ఆఖరయ్యేవరకూ ఉచిత బోధన సౌకర్యం కల్పించాలనీ యీ సమావేశం సిఫార్సు చేసింది.

నిర్బంధ విద్యను ప్రవేశపెట్టేందుకు ప్రతీ రాష్ట్రమూ తగు శాసనం చేయాలని సిఫార్సు చేయబడింది.

సొమ్ములేదని కార్యక్రమాన్ని నిలుపు చేయరాదనీ, సొమ్ము తక్కువైతే, కేంద్రం అవసరమైన ఆర్థిక సహాయం చేయగలదనీ కేంద్ర విద్యామంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి రాష్ట్ర మంత్రులకు హామీ యిచ్చారు.

పాఠశాలలేని ప్రతీ గ్రామంలోనూ పాఠశాలను యేర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని యీ సమావేశం సిఫార్సు చేసింది.

బాలికా విద్యా వ్యాప్తికి ప్రత్యేక కార్యక్రమం అమలు జరిపేందుకు రాష్ట్రాలకు అవసరమైన మొత్తాలను లభింప చేయడం అవసరమని సిఫార్సు చేయబడింది.

స్వచ్ఛంద సంస్థలు బాలికలకు, ముఖ్యంగా సెకండరీ స్థాయిలో విద్యా సంస్థలు నడిపేందుకుగాను వాటికి తగు ప్రోత్సాహ మివ్వాలని జాతీయ స్త్రీ విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఉద్బోధించారు.

ఉపాధ్యాయులకు సముచితమైన కనీస వేతనం పుంటేనేగాని ఏ విద్యా సంస్కరణ అయినా సాధ్యంకాదని డాక్టర్ శ్రీమాలి అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించేందుకు నియమించబడిన ఉపసంఘంచేసిన సిఫార్సులను యీ సమావేశం చర్చించి, ఆమోదించింది. శిక్షణ పొందిన ప్రాథమికోపాధ్యాయునికి కనీస ప్రాతిపదిక వేతనం 50 రూపాయలూ, శిక్షణ పొందని ప్రాథమికోపాధ్యాయునికి 40 రూపాయలూ వుండాలని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదనలు ఆధారంగా పై ఉపసంఘం సిఫార్సులు చేసింది. ఉపాధ్యాయులకు యింతకంటే తక్కువ జీతాలుగల రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు యీ సిఫార్సులను అమలు జరపగలవని ఆశించబడుతోంది.

విద్యార్థులలో జాతీయ చైతన్యం పెంపొందించడం అవసరమని రాష్ట్ర విద్యా మంత్రులందరూ అంగీకరించారు. ఈ విషయాన్ని గురించి సమగ్రంగా పరిశీలన జరిపేందుకు ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించాలని నిర్ణయించారు. జనవరిలో జరగబోయే కేంద్ర విద్యా సలహా మండలి సమావేశానికి యీ సంఘం తమ ప్రాథమిక నివేదికను సమర్పిస్తుంది.

హిందీ మాతృభాషకాని రాష్ట్రాలలో హిందీ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలను యేర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని యీ సమావేశం సిఫార్సు చేసింది. హిందీ భాషా ప్రచారానికి యిప్పుడుగల యేర్పాట్లకు సర్వే చేసి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో వాటిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని కూడా సిఫార్సు చేసింది.

ఒరిస్సా నుంచి తప్ప, తక్కిన అన్ని రాష్ట్రాల నుంచీ విద్యామంత్రులు యీ సమావేశానికి వచ్చారు. ఈ సమావేశంలో కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల తరపున వాటి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్, శ్రీ శ్రీమన్నారాయణ్, డాక్టర్ ఎ. ఎస్. ఖోస్లా, శ్రీ పి. ఎస్. కిర్పాల్‌లు కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

సిగరెట్ల బ్లాక్ మార్కెటు

వరంగల్, నవం 8

స్థానిక పాన్ మర్చంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశము కీ॥ శే॥ ఆకారపు నరసింగంగారి తోటలో సంఘ అధ్యక్షులు శ్రీ రాజ రాజమౌళిగారి అధ్యక్షతన జరిగినది. సమావేశములో అసోసియేషన్ కార్యకర్తలు ఎన్.మోహ, జి. మల్లేశం, శ్రీరాం కొమురయ్య, నోముల సత్యయ్య, సాంరాజ్ యాదగిరిగారలు బార్ మీనార్ సిగరెట్ల హోల్ సేల్ వ్యాపారి అక్రమ ప్రవర్తనను నిరసిస్తూ ప్రసంగించారు. హోల్ సేల్ యజమాని కంపెనీనుండి నెలకు 150 పెళ్ళ సిగరేట్లు వస్తుండగా వీటిని స్థానిక చిల్లర వర్తకులకు అమ్మకుండా సెప్టెంబర్ మాసమునుండి యితర ప్రాంతములకు రవాణా చేస్తున్నాడని పలువురు సభ్యులు విపులంగా విమర్శించారు. నిన్నటి మార్కెట్ ధర 1,000 సిగరేట్లకు కంపెనీ ధర 11-00 లకు బదులుగా 18-00 లకు పెరిగిపోయినది.

బిహార్‌లోని కమ్యూనిస్టు రాజకీయ బాధితులు

సహాయమివ్వ బిహార్ ప్రభుత్వ నిర్ణయం

పాట్నా, నవం 8

స్వాతంత్ర్య ఉద్యమ కాలములో తైళ్ళకువెళ్ళి లేక రహస్య జీవనాన్ని గడిపిన బాధల అనుభవించిన కమ్యూనిస్టులకు గూడా రాజకీయ బాధితుల నిధి నుండి సహాయం ఇవ్వ బిహార్ ప్రభుత్వం నిర్ణయించినదని బిహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణ సిన్హా తెలిపారు.

కార్మికులకు చెల్లించే బోనసు

కొంతభాగం సేవింగ్స్‌లో పెట్టడానికి బిల్లు

భువనేశ్వర్, నవం 8

పారిశ్రామిక సంస్థలలో వర్కర్లకు ఇచ్చే బోనసులో కొంతభాగాన్ని జాతీయ పొదుపు సర్టిఫికెట్లలో పెట్టుబడి పెట్టడానికై 1956 సంవత్సర వేతనపు చెల్లింపు చట్టాన్ని సవరించే బిల్లును ఒరిస్సా శాసనసభ ఆమోదించినది.

వైశ్యసంఘముఎన్నికలు

యెల్లారెడ్డి, నవంబరు 8

ఈమధ్య లింగంపేట గ్రామములో వైశ్య సంఘసభ జరుపబడెను. సుమారు 60 మంది సభ్యులు పాల్గొనిరి. ఈసభ శ్రీ.(గౌతభద్రయ్యగుప్త (ఎల్లారెడ్డి సంఘ కార్యదర్శి) అధ్యక్షతన జరుపబడెను.

సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి.

1 అధ్యక్షులు శ్రీ గజివాడ శివ్వయ్యగారు, 2 ఉపాధ్యక్షులు శ్రీ మ్యాడం కిష్టయ్యగారు, 3 కార్యదర్శి శ్రీ జకుసాని రాములుగారు, 4 ఉపకార్యదర్శి శ్రీ కాటిపాముల రాము 3 గారు, 5 కోశాధికారి శ్రీ గోండ్లి నారాయణుగారు.

ప్రధానోపాధ్యాయుల అకౌంటెంట్ టెస్టు

హైద్రాబాద్, నవంబరు 8

సెకండరీ మరియు శిక్షణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినుల అకౌంటెంట్ టెస్టు 1960 జనవరిలో జరుగుతుంది. ఈ పరీక్షకు కూర్చొనదలచిన అభ్యర్థులు జరిమానా లేకుండా దరఖాస్తులు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ 1960 డిసెంబరు 1. రూ. 1 జరిమానాతో 1960 డిసెంబరు 10 వ తేదీ వరకూ దరఖాస్తులు పెట్టుకోవచ్చును. దరఖాస్తుతోపాటు రూ 10 ల చలానునుకూడా దాఖలు చేయాలి వీటిని హైద్రాబాదులోని ప్రభుత్వ పరీక్షల కమీషనరు కార్యాలయంలో స్వీకరిస్తారు. నిర్ణీతగడువు తరువాతవచ్చే దరఖాస్తులు పరిశీలింపబడవు. పూర్తి వివరాలకై ఆంధ్ర ప్రదేశ్ గెజెటులో త్వరలో ప్రకటింపబడనున్న ఇందుకు సంబంధించిన ప్రకటనను చూడవచ్చును.

గుజరాత్‌లో దంతివాడ ప్రాజెక్టు

ఒకలక్ష పదివేల ఎకరాలకు నీరు లభ్యమయ్యే అవకాశం

న్యూఢిల్లీ, నవం 8

గుజరాత్ రాష్ట్రంలో బనాస్-కంతా జిల్లాలో దనేరా తాలూకాలో దంతివాడ గ్రామసమీపాన బనాస్ నదిపై ఆనకట్ట నిర్మాణాన్ని దంతివాడ జలాశయ పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది.

దంతివాడ జలాశయంలో మొత్తం 1,640 కోట్ల ఘనపుటడుగుల నీరు నిలువచేయ వీలవుతుంది. గుజరాత్‌లో బనాస్-కంతా జిల్లాలోనూ, మెహసానా జిల్లాలోనూ ఒకలక్ష పదివేల ఎకరాలకు సేద్యపు నీరు లభిస్తుంది.

కొద్ది కాలానంతరం ఇక్కడ దాదాపు వెయ్యికిలోవాట్లవిద్యుత్తును ఉత్పత్తి చేయాలని కూడా తలపెట్టబడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తి అయ్యే యీ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 911.24 లక్షలు ఖర్చుఅవుతుందని అంచనా.

నీళ్లమీద తేలే రాయి!

మాస్కో, నవంబరు 8

పెర్‌లైట్ అనే అగ్నిపర్వత శిలను భూగర్భ శాస్త్రజ్ఞులు నీళ్లమీద తేలేరాయి అని అంటుంటారు.

పెర్‌లైట్ దాని సహజ రూపంలో చాలా బరువుగా, నల్లటి గాజు ముక్కలాగ ఉంటుంది. కాని పెర్‌లైట్‌ను 1,000-1,100 సెంటిగ్రేడు డిగ్రీలకు వేడి చేసినట్లయితే అది నురుగు లాగ తయారయి దాని ఘన పరిమాణం 13-14 రెట్లు పెరుగుతుంది. అటువంటి పెర్‌లైట్ యొక్క ఒక ఘనపు మీటర్ ముక్క 200-300 గ్రాములకు మించి ఉండదు. నీటిలో వేస్తే అది పైకి తేలుతుందేగాని మునగదు.

సోవియట్ దేశంలోని మొట్టమొదటి పెర్‌లైట్‌గని యిటీవలనే కనుగొనబడింది. ఆర్మీనియాలో కనుగొనబడిన యీ గనిలోంచి యిప్పుడు పెర్‌లైట్ అధిక మొత్తాల్లోతీయబడుతున్నది తజికిస్తాన్‌లో కూడా యిది లభిస్తుంది. దీనిని గృహ నిర్మాణాల్లో ఉపయోగించవచ్చును.

గాజు భవనం!

మాస్కో, నవంబరు 8

సూర్యరశ్మిలో తళ తళ మెరుస్తూ ఒక బ్రహ్మాండమైన స్ఫటికంలాగ కనబడే ఒక క్రీడా భవనాన్ని ఉజ్బెయిన్ రాజధాని కీవ్‌లో ఇటీవల నిర్మించారు అది ఫెర్రో - కాంక్రీట్, అల్యూమినియం, గాజులతో నిర్మింపబడింది. అందువల్ల అది అతి తేలికగా కూడా ఉంటుంది.

ఈ భవనం ఎయిర్ కండిషన్ చేయబడింది. గుండ్రంగా తిరుగుతూ ఉండే రంగస్థలం ఉన్నది. 1,200 మంది కూర్చోటానికి యీ భవనంలో యేర్పాట్లున్నాయి.

హైద్రాబాదు కేంద్ర మత్స్య పారిశ్రామిక సంఘం

హైద్రాబాద్, నవం 8

హైద్రాబాదు కేంద్ర మత్స్య పారిశ్రామికుల సహకార సంఘానికి నవంబర్ 11వతేదీ సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ముషీరాబాద్‌లోని గంగపుత్ర సంఘ ఆవరణలో ప్రారంభోత్సవం చేస్తారు. లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు.

35 చెర్వులకు గండ్లు

బెంగ్లూర్, నవం 8

ఈమధ్య టిక్‌మాన్‌గలుర్ తుమ్కుర్ జిల్లాలలో కురిసిన అధిక వర్షాలకు 35 చెర్వులు తెగిపోయినవి. ముగురు వరదనీటిలో కొట్టుకుపోయారు.

భారతీయ భాషలకు వైజ్ఞానిక పదావళి

కేంద్ర సలహా మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, నవంబరు 8

భారతీయ భాషలలో సాంకేతిక పదాలకు పర్యాయపదాలను రూపొందించడంలో లేదాఎంచుకోడంలో వీలైనన్ని ఎక్కువ ప్రాంతీయ భాషలలో వాడుకలోఉన్న పదాలను స్వీకరించడానికి ప్రయత్నించాలని, వైజ్ఞానిక సాంకేతిక పరిభాషా సలహామండలి ఇక్కడ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్. శ్రీమాలిఅధ్యక్షతన జరిగిన ప్రథమ సమావేశంలో సిఫార్సు చేసింది.

పరిభాషను వినియోగించేవారికి పారిభాషిక పదాలు మరీ సంక్షిప్తంగాను, లేదా గందరగోళంగాను లేదా వాడుక చాలా దూరమైనవిగానూలని పించకుండా ఉండేటట్టు యీపదజాలాన్ని రూపొందించాలని మండలి స్పష్టంచేసింది. కొత్త పరిభాషను దేశములో పరివ్యాప్తం చేయడంకోసం సలహా మండలి అనేక ముఖ్యమైన సిఫార్సులుచేసింది. అంతర్జాతీయరూఢులను భారతీయ రూపంలో వాడుక చేయాలనీ, భారతీయభాషలలోబహు భాషా నిఘంటువును శాస్త్ర విషయకమైన పాఠ్యపుస్తకాలను తయారు చేయించాలనీ వారు సిఫార్సుచేశారు.

కేరళ ముఖ్యమంత్రి, పశ్చిమ బెంగాలు, మద్రాసు, మహారాష్ట్ర,జమ్ము కాశ్మీర్, బీహారు. విద్యామంత్రులు, సాగర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, విశ్వవిద్యాలయాలు, కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ, దేశీయాంగ మంత్రిత్వశాఖ, రేడియో సమాచార మంత్రిత్వశాఖ, విద్యా మంత్రిత్వశాఖ, యూనివర్సిటీగ్రాంట్ల కమిషను ప్రతినిధులు మొదలైనవారు సమావేశానికి హాజరైనారు. డాక్టర్ శ్రీమాలి పారిభాషిపన్యాసమిస్తూ, ప్రస్తుత సాంకేతిక వైజ్ఞానిక ప్రగతి దృష్ట్యా. భారతీయ భాషలు తగు విధముగా మార్పుచెందాలనీ, సాటిలేని సంస్కృతభాష గతంలో బలీయమైన అనుబంధంగా ఉండేదనీ అన్నారు మన ప్రాంతీయ భాషలు, సారస్వతాలలో అనేకం, సంస్కృతంద్వారాఅవసరాలను సేకరించుకున్నాయనీ, దర్శన శాస్త్రం, సారస్వత విమర్శ, ఆయుర్వేదం,గణితశాస్త్రం, ఖగోళశాస్త్రం వాస్తుశాస్త్రం,న్యాయశాస్త్రంవంటిలో అనేక ప్రాంతీయ భాషలకు సామాన్యమైన పరిభాష ఏర్పడిందంటేఅందులో వింత ఏమీలేదనీ చెప్పారు.

మనం ఇప్పుడు అంతర్జాతీయ పరిభాషనుండి పదాలను అరువు తెచ్చుకొని దేశానికంతటికీ పనికివచ్చే సామాన్య పదజాలాన్ని సంకేతాలను రూపొందించుకోవలసి ఉండనీ, పారిభాషికపదాలను సృష్టించుకోవడంలో ప్రాచీన భారతీయ భాషలు కూడా మనం వినియోగించుకోవలసి ఉంటుందనీ డా॥ శ్రీమాలి వివరించారు.

సమన్వయం

వేర్వేరు సంస్థలు వేర్వేరుపదాలను సృష్టించకుండా, సాంకేతిక వైజ్ఞానిక పరిభాషా స్థాయీసంఘంవంటి ఒకే సంస్థ పదజాల రచనా కార్యక్రమాన్ని సమన్వయ పరచడం అవసరమన్నారు. రాష్ట్రప్రభుత్వాలు,విద్యా సంస్థలు సహకరిస్తేనే తప్ప స్థాయీసంఘం తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని చెప్పారు. విద్యారంగంలో అరాచకాన్ని నివారించాలనీ, అధికార భాషలపై పార్లమంటరీ సంఘం నివేదికలోని సూచనల దృష్ట్యా, వీలైనంత సారూప్యాన్ని సాధించాలని మంత్రి నొక్కిచెప్పారు.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కేంద్ర హిందీ డైరెక్టరేటు వివిధ రంగాలకు చెందిన 2 లక్షల సాంకేతిక పదాలను ఇంతవరకు రూపొందించిందనీ, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాసంస్థలూ కూడా బాగా కృషిచేస్తున్నాయనీ అన్నారు. కళలు, శాస్త్రం, విజ్ఞానం, పరిపాలన, న్యాయశాస్త్రాలలోనుంచి పరిభాష ఇప్పుడు దేశంలోతయారైందన్నారు.

అంతర్జాతీయ పారిభాషిక పదాలు

అంతర్జాతీయ పారిభాషిక పదాలను నిరాకరించడం భారతదేశంలో శాస్త్రాభివృద్ధికి చాలా హానికరమనీ, అయితే అయిన దానికీ కాని దానికీ ఇతర భాషలనుండిఅరువు తెచ్చుకోవాలని దీనిఅర్థం కాదనీప్రపంచంలో అభివృద్ధిచెందిన భాషలలోచాల వాటిలో వాడుకలో ఉన్న వైజ్ఞానిక, సాంకేతిక పదాలనేం అరువు తెచ్చుకోవడంలో తప్పేమీలేదని డాక్టర్ శ్రీమాలి ఉదహరించారు.

భారతీయ భాషలలో వైజ్ఞానిక,సాంకేతిక పదాలు [illegible] అధ్యక్షుడు డాక్టరు డి ఎస్. కొఠారీ చేసిన ప్రతిపాదనలను సలహామండలి సుదీర్ఘంగాచర్చించింది. పాఠశాలల్లో వాడుకచేసే నిమిత్తం ప్రామాణికమైన శాస్త్ర విషయక పాఠ్యపుస్తకాలను తయారుచేయించే విషయం శ్రద్ధగా పరిశీలించాలని మండలి సిఫార్సుచేసింది జాతీయస్థాయిలో వై

ఇప్పుడు అపాదమస్తకం ప్రతివారినీ

"పర్యావరణ" అవహించాల్సిన యుగంలోంచి భారతదేశం నడుస్తున్నది అందుకే ప్రణాళికల తయారీలోను, అమలులోను ప్రజాసహకారాన్ని గురించి ఉద్ఘాటనలూ ఉద్బోధలూ సాగుతున్నాయి. ప్రభుత్వం ద్వారా పనిమాదారం అందినా అది పర్యావరణ ప్రచార ధోరణికి భార్తరంగువేయబడినదిగానే ఉండడం మరి సహజమే!

"అయితే"- అంటూ నొక్కాడు పన్నాయినొక్కుమాజాజమ్మ. ప్రణాళిక తయ్యారీలోను అమలులోను వీటికవసరమైన ప్రచారంలోనుఅర్థికదృష్టి ప్రధానముగాఉండా అవసరదృష్టి ప్రధానముగాఉండా అని వాజమ్మ ప్రశ్న.

స్వాతంత్ర్య సాధనానంతరంఆస్వాతంత్ర్యాన్ని ఆర్థికరంగానికి విస్తరింపజేయాల్సి ఉన్నందున ముఖ్యంగా దేశ ఆర్థికావసరాలదృష్టితోనే ప్రణాళికలు తయారవుతున్నమాటవాస్తవం అందుకనే దేశంలో పారుపుఉద్యమం, దేశానికి విదేశీసహాయం అవసరమవుతున్నాయి. అన్ని మంత్రిత్వశాఖలూ పర్యావరణాదృష్టితో పనిచేస్తున్నాయి

"తీర్థానికి తీర్థము ప్రసాదానికి పర్యావరణమూ..." అంటూ గొణిగాడు వాజమ్మ. వాకు కాస్త కోపంవచ్చింది. దేశప్రగతికోసం, రాత్రింబగళ్ళు ఎంతో శ్రమచేసి శ్రమిస్తున్న వాళ్లమీద ఏమాత్రం సానుభూతిగా మాట్లాడకపోతే ఎవర్నయినాసరే- చట్టప్రకారం పేరస్తున్ని అవుతానేమోనని భయం ఉన్నందువల్లగాని- తలబ్రద్దలు చేద్దామని ఉంటుంది. (ఆమాట అంటే నమ్ముతారో నమ్మరో) అయినా అధికార వికేంద్రీకరణంకన్న ఉత్తమ పర్యావరణ విజయవిధానంనామట్టుకు వాకు కనిపించలేదు. (ఆమాటేమంటే, ఎవరో మా వాజమ్మ మిత్రుడు ఎస్. ఇ. ఓ. అంటే సీటింగ్ అండ్ ఈటింగ్ ఆఫీసర్ అని నిర్వచించాడని పర్యావరణించాడు. లోపాలుఎక్కడైనా ఉంటాయి, అయినా మంచి జరుగుతుంటే దాన్ని ఎద్దేవా చేసేవాళ్ళు ఉంటారు తెండి!)

ఇంతకూ ప్రణాళికల్ని అవసరాల్ని బట్టి తయారుచేయాలని మాజాజమ్మ వాదన. వాదన్న దేవరు? అసలు అలా జరుగడంలేదని మాజాజమ్మ ఎందుకనుకోవాలి? నలుగురూ దుయ్యబట్టే పరికి మాజాజమ్మ కాను ప్రభుత్వ పర్యావరణకలకు ఏమాత్రం వ్యతిరేకిని కానని ఒక కేటగారికల్ స్టేట్ మెంట్ చేసి తనఅభిప్రాయాన్ని ఇలా ఉపన్యసించాడు:

"పర్యావరణజీవనస్థాయిని పెంచాలన్న విశాలదృక్పథంతోనే ప్రణాళికలు తయారవుతున్నాయి. యిందులో విప్రతిపత్తిలేదు. అయితే నిరుద్యోగ సమస్య తీరనిదే జీవనస్థాయి పెరగడమేలా? దేవుడులేని గుడిలాగాఉంది యిది. పళాళాళాళా అభివృద్ధి ప్రణాళికల్ని తయారుచేస్తున్నది. మనదేశ ఆర్థికస్తోమతను దృష్టిలోఉంచుకొని అంచనాల్ని మారుస్తున్నాం. రెండు పర్యావరణాల్లోనూ యితరటార్గెట్లన్నీ సాధించాం గాని నిరుద్యోగసమస్యపై టార్గెట్ 50 శాతం మాత్రమే తీర్చినట్లు తెలుస్తోంది. ఎంప్లాయిమెంట్ ఎక్సేంజి లెక్కలవల్ల యీవిషయం తేలినట్లయితే మిగిలిన 50 శాతం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల అవసరం లేకుండానే ఉద్యోగాలు సంపాదించుకున్నవారై ఉండాలి లేదా మన అంచనాలు తలక్రిందులై ఉండాలి. జనాభా పెరిగినప్పటికీ రెండుప్రణాళికల చివరకూ పెరిగినజనాభాయింతా విద్యార్థిదశదాటిపోయిందే వీలులేదుకదా! పోనీ దేశావసరాల నిక్కచ్చిలెక్కలు తయారుచేసి దానిప్రకారం రాష్ట్రాల వారీగా ప్రణాళికల్ని నిర్ధారిస్తే బావుండును. అలాజరుగుతున్నదా? అంటారేమో, నిజమేనేమోగాని, అమల్లో అలా అనిపించడంలేదు.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే తీసుకోండి. జనాభాసుబట్టి అవసరమైన అభివృద్ధిని అంచనావేసి నిరుద్యోగుల అంచనాను దానికి జమకట్టవీలున్నన్ని పరిశ్రమల్ని రాష్ట్రానికి కేటాయిస్తున్నారా? సదీజలాల వినియోగ సామర్థ్యాన్ని బట్టివినియోగావకాశాల్ని బట్టి ప్రాజెక్టులు మంజూరవుతున్నాయా? కేవలం కళాశాలలు, పాఠశాలలు పెంచే ఉద్యమం సాగుతున్నదే గాని అందులో తయారయ్యే విద్యార్థులు ఎంతమంది ఉంటారో అంచనావేసి వారందరికీ జీవనోపాధికి వీలుగా అభివృద్ధి పథకాలుఏర్పాటవుతున్నాయా? పోనీ డబ్బునుబట్టి పరిమితంచేయాల్సిన అభివృద్ధిపథకాలకుగాను ఎంతమంది పతకపో ఉద్యోగులు అవసరమో వారో అంతమాత్రమే ఆయా కాలేజీల్లో తయారయ్యేట్లుచూసి మిగిలిన విద్యార్థుల సామర్థ్యాన్ని బహుళార్థ పాథకనైపుణ్యంవైపు విధిగా మళ్ళించే పర్యాయత్నాలు సాగుతున్నాయా? పాఠశాలలు పెంచడం విద్యాశాఖపని, ఎక్కడా ఫలసాయం పెంచాలనడం వ్యవసాయశాఖ ఆదర్శం, ఎక్కువ సహకారసంఘాల ఏర్పాటు ఆశాఖ లక్ష్యం, రకరకాల అభివృద్ధిపథకాల్ని పర్యావేక్షపెట్టడం పర్యావరణశాఖ ఉద్దేశం- ఇలా ఏశాఖ అభివృద్ధి ఆశాఖదిగానే ఉన్నప్పుడు యీఅభివృద్ధిపథకాలా నిరుద్యోగ నిర్మూలనమీద కేంద్రీకృతం కానప్పుడు మనఅవసరాన్ని బట్టి మన వద్ద సిద్ధంగాఉండగలనిపుణులసంఖ్యను బట్టి పథకాలు కేటాయింపబడనప్పుడు పర్యావరణాన్ని సాగినా నిరుద్యోగ సమస్య తీరుతుందంటారా? అందుకని రాష్ట్రాలస్థాయిలోను తరువాత కేంద్ర స్థాయిలోను కోఆర్డినేషన్ మంత్రిత్వశాఖలను ఏర్పాటుచేసి వాటిద్వారా ఆదర్శాన్నిబట్టి ప్రణాళికలుకాక అవసరాన్నిబట్టి అవకాశాన్నిబట్టి ప్రణాళికల్ని అమల్లోకితెచ్చేఅవసరంమాత్రమే నేను చెప్పదలిచాను. మీరు ప్రణాళికలు ఎలాగైనా తయారుచేయండి, నిరుద్యోగసమస్యనిశ్శేషంఅయితేతప్ప జీవనస్థాయి పెరుగుదలకు విలువలేదు. పర్యావరణ అయిదేళ్ళలెక్కకు నిరుద్యోగులు "నిల్" అవగల పద్ధతిన ప్రణాళికలవసరమైతే అవి తయారుచేయండి లేకపోతే కొందరు ప్రజల జీవనస్థాయి పెరిగినప్పటికీ నిరుద్యోగుల భారంవల్ల ఆస్థాయి నిష్ఫలమౌతుంది."

ఇంత ఉపన్యాసమూ విన్నందుకు, సమాటకామాటే చెప్పుకోవాలి, పాపం. వాజమ్మ అందరికీ టి ప్రాగిందాడు. ఇంక పనేముంది, అందరం వెళ్ళిపోయాం.

—"పాధారణుడు"

అగ్నిప్రమాదాల నివారణకు శాస్త్ర విజ్ఞానం తోడ్పాటు

యుద్ధం తరువాత బ్రిటన్‌లో జరిగిన పరిశోధనలు

బ్రిటన్‌లో అగ్ని ప్రమాదాల నివారణశాఖ చాలా సమర్థవంతమైంది. ప్రత్యేక పద్ధతులనూ, పరికరాలనూ యీ శాఖలో ఉపయోగించుకుంటున్నారు. 1859కి పూర్వం మూడు సంవత్సరాలు ప్రపంచ దేశాలన్నింటిలా అగ్ని ప్రమాదాలు ఎక్కువవుతున్న పరిస్థితులలో బ్రిటనులో యీ ప్రమాదాల వల్ల నష్టము చాలా తగ్గినది. 1959 లో పరిస్థితి మారినది.

యుద్ధ కాలంలో అగ్ని ప్రమాదాల నివారణ శాఖను జాతీయం చేశారు. 1947 లో మళ్ళీ కౌంటీలకూ తదితర స్థానిక పరిపాలనా సంస్థలకూ స్వాధీనము చేశారు. దేశంలోని 185 అగ్ని ప్రమాద నివారణ దళాలనూ సమన్వయము చేసేందుకు ఓ కళాశాలతో సహా కొన్ని సంస్థలు ఏర్పడినవి. ఇప్పుడు యీ శాఖలో 20,000లకుపైగా పురుషులూ, 500 మంది స్త్రీలూ, కొంతకాలం పని చేసేవారు 14,000ల మంది పని చేస్తున్నారు.

ఇప్పటి అగ్నిప్రమాద నివారణ కేంద్రంలో హంగులన్నీ ఉంటాయి- కంట్రోల్ రూమ్, సిగ్నలింగ్ కేంద్రం, డజన్లకొద్దీ కర్మాగారాలలో అగ్నిప్రమాదాల ఆచూకీ కనిపెట్టే యంత్రాలూ ఉన్నవి. ఇంకా ఆధునిక పరికరాలూ కేంద్రంలోనున్నవి కొన్ని కేంద్రాలకు.

లాంగ్ టైర్-సెయింట్ హెలెన్స్‌లోని అగ్నిప్రమాద నివారణ కేంద్రంలోని యంత్రాలు మనిషి సహాయం అంత అవసరం లేకుండా వాటంతట అవే పని చేస్తవి. అగ్ని ప్రమాదము సమాచారం అందగానే కాపలా గదిలో మనిషి ఒక బొత్తాము ఒత్తుతాడు. ఇంజన్లన్నీ సిద్ధమవుతవి. ఏకేవి కావలసినదీ స్పష్టమవుతుంది కేంద్రం తలుపులు తెరుచుకొంటవి. కేంద్ర విస్తరిణ యంత్రాలు పని ప్రారంభించుతవి. అవసరమయ్యే యంత్రాలు అన్నీ కేంద్రంనుంచి వెళ్లిన తరువాత మిగతా యంత్రాలు పని మానేస్తవి. ఇదంతా యంత్రాలద్వారానే జరుగుతుంది.

ఈ కేంద్రమంతటిలో పిన్నర మైళ్ళ పొడవు విద్యుద్ధ్వక్తి తీగలూ, 15,000ల విద్యుద్ధ్వక్తి "కూడలులూ" ఉన్నవి. నిర్మాణానికి పా. 1,15,000లు ఖర్చు అయినది. ఐరోపా అంతటిలో ఆధునికమైనదని ప్రసిద్ధి.

నిచ్చెనలూ-ఇజార్లూ

1880 వరకూ అగ్ని ప్రమాదాల నివారణలో ఉపయోగించే నిచ్చెనలు కొయ్యతో తయారవుతూండేవి- పొడవు సుమారు 30 అడుగులుంటూ ఉండేవి. ఆతరువాత ఉక్కుతో తయారైన 100 అడుగుల ఎత్తు నిచ్చెనలు వచ్చినవి. ఎటుపడితే అటు తిప్పుటానికి వీలైన "హైడ్రాలిక్" కంట్రోలు నిచ్చెనలు,అల్యూమినియమ్ నిచ్చెనలూకూడా వాడుకలోకి వచ్చినవి.

అగ్ని ప్రమాద నివారణ దళాలలో పని చేసేవారి దుస్తులలో చాలా మార్పులు వచ్చినవి. సులభముగా నిప్పుంటుకోని ఓ రకం దుస్తులు 1952 సంవత్సరంలో వచ్చినవి. ఆతరువాత రెండు సంవత్సరాలకు ప్లాస్టిక్ ఇజార్లు వచ్చినవి.

ఇదివరకటికంటే చాలా నిరపాయకరంగా యీనాడు అగ్నిప్రమాద నివారణశాఖలో ఉద్యోగులు పని చేయగలుగుతున్నారు. 30-120 డిగ్రీలలో నీటిని "ప్రవాహాలుగా" చిమ్మే సాధనాలు వాడుకలోవున్నవి. అవసరమైతే "గాలి పీల్చడానికి" ఉపయోగపడే పరికరాన్నికూడా యీ శాఖలో ఉద్యోగి తగిలించుకొని ఉపయోగించవచ్చు. ఇంగులో రెండు రకాల పరికరాలు. ప్రాణవాయువు ప్రవాహాలుండే పరికరాలూ రకం. ఇవి కొంచెం బరువుగా వుంటవి. అన్నిటికంటే తేలికగా మిగతా యంత్రాలు పని మానేస్తవి. ఇదంతా యంత్రాలద్వారానే జరుగుతుంది.

ఈ పరికరాలు పనిచేయునప్పుడు కన్ట్రోల్ బోర్డు మాదిరిగా మడిచివేయవచ్చు. స్నానాల గదికి ప్రత్యేకం స్థలం లేనివారికి కూడా ఉపయోగపడుతుంది. నీళ్ళు తీసుకువచ్చే గొట్టం, నీటిని బయటికి చుంబించే గొట్టం, విద్యుద్ధ్వక్తి అవసరము. దీనికి ఎసామిల్ "చెయువు" మాదిరి పని చేస్తుంటుంది. చుట్టూ కొయ్య చట్రం ఉంటుంది. ప్లాస్టిక్ తెరలుంటవి. 20 గ్యాలన్ల నీటిని పట్టి చేసే రాగి చెయువు ఉంటుంది.

చెత్తా చెదారం తొందరగా తీసేసే యంత్రం

చెత్తా చెదారములను తొందరతొందరగా తీసేసి శుభ్రం చేసే యంత్రాన్ని యునైటెడ్ కింగ్డమ్‌లో ఒక సంస్థ తయారు చేసింది. నౌకలలోనూ, ఆస్పత్రులలోనూ, హోటళ్ళలోనూ, పరిశోధనాలయాలలోనూ బాగా ఉపయోగపడుతుంది. 3హార్స్ పవర్ మోటారు ఒకటి ఉంటుంది. దాని సహాయంతో యీ యంత్రం పని చేస్తుంది. చెత్తాచెదారములను నలుసులు నలుసులుగా చేసేసే పరికరమొకటి వుంటుంది. దాని మీదికి ధారగా నీళ్లు పడుతూంటవి. ఈ యంత్రానికి వచ్చే నీటిని అడుపులోపెట్టే ఆయస్కాంతపు కవాటం ఒకటి ఉంటుంది.

వారానికి 5,000 ల టెలివిజన్ సెట్లు

కవెంట్రీలోని జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ కర్మాగారం వారానికి 5 వేల టెలివిజన్‌లను తయారుచేస్తోంది. ఆధునిక యంత్రాలను విరివిగా వినియోగించి తక్కువ ఖర్చుతో టెలివిజన్ సెట్లను తయారు చేస్తున్నారు.

విజ్ఞాన విశేషాలు

అంధులు చదవడానికి ఉపయోగపడే ఎలెక్ట్రానిక్ పరికరం

ఎలెక్ట్రానిక్ పరికరం సహాయంతో కుమారి మేరీజేమ్సన్ అనే అంధురాలు ఒక నవలను గబగబా చదివేసింది. ఈమె పుట్టుగుడ్డి. ఈమె ఉపయోగించినది "ఆప్టోఫోన్" పరికరం. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో తయారుచేశారు మొదట దీనిని. అప్పులోని మాటలను "శబ్దతరంగాలుగా" "ధ్వని తరంగాలుగా" మార్చే ఎలెక్ట్రిక్ సెట్స్‌ను ఇప్పుడు ఈ పరికరంలో అమర్చారు. పుస్తకాన్నిపట్టుకుని ఉపకరణమొకటి ఈపరికరంలో ఉంటుంది. పుస్తకంలోని ప్రతిఅక్షరమునూ "కాలమ్" క్రమపద్ధతిలో పోతూంటుంది. అయా అక్షరాల ప్రమాణాన్నిబట్టి ఎక్కువ కాలము లేదా తక్కువ కాలము ప్రసారమవుతుంది. అంటే అప్పులోని అక్షరాలు సంగీతంలోని "సరిపదగమాల" మాదిరి ధ్వని తరంగాలుగా మారుతుందన్న మాట. ఆయ స్వర పదాలు మాత్రమే పలుకుతవి. కాటిని జేమ్సన్ బాగా అభ్యాసం చేసింది కనుక నిమిషానికి 48 మాటలుదాకా చదవగలుగుతోంది.

వార్తాపత్రిక చదవగలదని, సొంతముగా టైప్‌చేసిన అక్షరాలు సరిగ్గా ఉన్నదీలేనిదీ సరి చూడగలదనీ ఆమె చెబుతోంది. ఈ పరికరం సహాయముతో బిగ్గరగా వినవచ్చేట్టు చదివే యంత్రాన్ని తయారు చేయవచ్చునని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

లారీలలోంచి పొగ ఎక్కువగా రాకుండా చేసే పరికరం

రోడ్లమీద తిరిగే లారీలలోంచి పొగ ఎక్కువగా రాకుండా డీజిల్ ఇంజన్లను సర్దుబాటు చేసే పరికరమును యునైటెడ్ కింగ్డమ్‌లో ఒక సంస్థ తయారు చేసింది. జోరుగా పని చేసే ఇంజెక్షన్ పంపులను అమర్చుతారు. కాపలసినట్టు వీటిని సర్దుకునే వీలుంటుంది. ఈ పరికరాన్ని అమర్చితే మామూలుకంటే తక్కువ బొగ్గు వినియోగించుతుంది లారీ. కాలగా మిగిలే బొగ్గు, ధూళిని పొగగా బయటికి వదలబడిన అవసరము ఉండదు. కనుక నగరాలలో తిరిగే లారీలవల్ల పొరలకు అట్టే ఇబ్బంది ఉండదు.

"సంచార స్నానాల తొట్టి"

ఎక్కడికి పడితే అక్కడికి సులభముగా తీసుకువెళ్ళడానికి వీలైన స్నానాల తొట్టిని బ్రిటన్‌లో ఇటీవల తయారు చేశారు. ఉపయోగించదల్చుకున్నప్పుడు కన్ట్రోల్ బోర్డు మాదిరిగా మడిచివేయవచ్చు. స్నానాల గదికి ప్రత్యేకం స్థలం లేనివారికి కూడా ఉపయోగపడుతుంది. నీళ్ళు తీసుకువచ్చే గొట్టం, నీటిని బయటికి చుంబించే గొట్టం, విద్యుద్ధ్వక్తి అవసరము. దీనికి ఎసామిల్ "చెయువు" మాదిరి పథకం ఉంటుంది. చుట్టూ కొయ్య చట్రం ఉంటుంది. ప్లాస్టిక్ తెరలుంటవి. 20 గ్యాలన్ల నీటిని పట్టి చేసే రాగి చెయువు ఉంటుంది.

ఇనుపగొట్టాలనుకోసే కొత్త పరికరం

మామూలుగా ఇనుప గొట్టాలవంటి వాటిని కోసేప్పుడు "నిప్పు రవ్వలు" రావడం కద్దు. అటువంటి రవ్వలు రాకుండా కొయ్యడానికి పనికివచ్చే పరికరాన్ని (అంటిపెట్టుకుని ఉంటుంది) యునైటెడ్ కింగ్డమ్‌లో ఒక సంస్థ తయారుచేసింది. దీనికి పళ్ళు లోపలి భాగంలో వుంటవి. ఇది "అపూర్వమైన" రంధ్రము. వృత్త ఖండము మాదిరి వుంటుంది. గుండ్రటి ప్లేటుమీద అవ ఉక్కు "వృత్తఖండాలు" వేగంగా తిరుగుతూంటవి. లోపలున్న కోసే పరికరాలు ఇవే. ఇవి మొద్దుబారిపోతే సులభంగా పదును పెట్టవచ్చు. ఇవన్నీ ఓ గొట్టంమీద అమర్చిఉంటవి.——

62 ఏళ్ళ కాలినడకను 10,000 మైళ్ళ పర్యటన

ఫ్రెస్నో, నవంబర్ 8

పైరీనీయాలోని ఓవిస్కీ నగర నివాసి, 62 ఏళ్ళ వృద్ధుడూ అయిన పోలీకార్పోవ్ సోవియట్ దేశంలో 10,000 మైళ్లు కాలినడకన పర్యటన ప్రారంభించాడు. ఆయన పుట్టిరోజు నుమారు 4.88 మైళ్లు నడిచాడు. వృద్ధాప్యంలో వున్నప్పటికీ ఆయన, 13 కిలోగ్రాముల బరువుగల మూట భుజాన వేసుకొని రోజూ పాతిక మైళ్ళకుపైగా నడుస్తున్నాడు.

పోలీకార్పోవ్ తన పాదయాత్ర ప్రారంభించి 400 రోజులైంది. ఇప్పుడు ఉక్రేయిన్‌లో వున్నాడు. ఆయన రష్యన్ సమూహ్య విధురేనియా, లిట్వియా, విస్తోనియా, బైలోరష్యా, మోల్డావియాలలో పండలకొద్దీ పట్టణాలూ, పల్లెలూ సందర్శించాడు. ప్రతిచోటా ఆయన ప్రజలను కలుసుకుని సోవియట్ దేశములో సర్వత్రా జరుగుతున్న నిర్మాణ కృషిని గూర్చి వారికి తెలియజేస్తున్నాడు.

ఆయన మంచి ఆరోగ్యముగా వున్నాడు. (టాస్) ——

కేంద్ర ఎకైజ్శాఖ పునర్వ్యవస్థీకరణ

ఏడుగురుసభ్యులతో సంఘం నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర ఎకైజ్ శాఖ నిర్వహణను పరిశీలించి ఆశాఖను పునర్వ్యవస్థీకరించే నిమిత్తం సిఫార్సులు చేయడానికి భారతప్రభుత్వంవారు ఏడుగురుసభ్యులగల ఒక సంఘాన్ని నియమించారు.

ఇటీవలివరకూ భారత ఆడిటరు జనరలు, కంట్రోలరుగావున్న శ్రీ ఎ. కె. చందా యీసంఘానికిఅధ్యక్షులు. సభ్యులు: శ్రీ బాబూభాయ్ యం. పటేల్, యం. పి; శ్రీ ఎన్. పి. వాధ్వానీ, ఎం.పి; శ్రీ బి.సి.ఘోష్, ఎం.పి; శ్రీ కె.కె. కౌశిక్, ఆసోసియేషనుకు చెందిన ఆఫ్ కామర్స్ మాజీఅధ్యక్షుడు. శ్రీ ఎ ఎం యం. మురుగప్ప చెట్టియార్, భారత వాణిజ్య పరిశ్రమలమండళ్ళ సమాఖ్య అధ్యక్షుడు, శ్రీ ఆర్. ఎస్. మిశ్రా, కస్టమ్స్ కేంద్ర ఎకైజ్ శాఖకాలూకు అధ్యాయిషీ వ్యవహారాల డైరెక్టరు శ్రీ ఆర్.ఎస్. మిశ్రా యీసంఘానికి కార్యదర్శికూడా.

ఈసంఘం పరిశీలించే అంశాలు: కేంద్ర ఎకైజ్ శాఖ వ్యవస్థాసంబంధమైన పాలకసంబంధమైన నిర్మాణ వ్యవహారాలను పరిశీలించి, కనిష్ఠ వ్యయంతో గరిష్ఠసామర్థ్యాన్ని పెంపొందింపడానికి అవసరమైన చర్యలు సిఫార్సుచేయడం, కేంద్ర ఎకైజ్ చట్టాన్నీ, దాని నిబంధనలనూ, సవరించి వాటి అధునికీకరణ, సులభతరంచేయడం, మారుతున్న పరిస్థితులకనుగుణంగా యంత్రాంగాన్ని పరిచేయడానికి అవసరమైన చర్యలను సిఫార్సు చేయడం, దర్యాప్తులకు సంబంధించిన యితర సిఫార్సులు చేయడం.

ఈసంఘం ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో వుంటుంది. ఆసంఘం తమనివేదికను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శాలూకు రెవిన్యూశాఖకు 1961 అక్టోబరు 31 వతేదీలోగా అందజేస్తుంది.

ఈసంఘాన్ని వెలకొల్పుతూ భారత ప్రభుత్వం చేసినపరిశీలనలో, యూనియను ఎకైజ్ సుంకాలవల్ల వచ్చే ఆదాయం ఇటీవల పెరిగినదనీ, ప్రభుత్వ ఆదాయంరీత్యా యీసుంకాల ప్రాముఖ్యం ఇంకా పెరుగగలదనీ తెలియజేశారు. అందువల్ల ఎకైజ్ సుంకాలను వసూలుచేసే బాధ్యతగల శాఖనూ, అది అనుసరించే విధానాలను పరిశీలించడం అవసరమైనదనీ కూడా ఆదేశాన్నంలోపేర్కొన్నారు. పార్లమెంట్ శాలూకు అంచనాల సంఘం తమ 57వ నివేదికలో యీ అభిప్రాయాన్ని తెలియజేసింది.

చిత్రసీమ

త్వరలో పద్మినివివాహం

ప్రఖ్యాత తమిళ, మళయాళ, ఆంధ్ర, హిందీ చిత్రాల నాట్యతార పద్మిని త్వరలోనే కేరళలో ఒక ధనవంతుడైన డాక్టరును పెళ్ళి చేసుకోబోతున్నట్లు తెలుస్తున్నది ఆమె తల్లి సరస్వతి అమ్మ సంబంధాన్ని కుదురుస్తున్నది. ప్రస్తుతం పద్మిని నటిస్తున్న చిత్రాలన్నీ పూర్తి అయిన తర్వాత యీ వివాహం జరుగగలదట మైసూరులో ఒక చిత్రంలో నటించడానికి వెళ్ళి తిరిగివచ్చినపిమ్మట యీవివాహ వార్త బహిరంగ పరచబడుతుందనుకుంటున్నారు. కుటుంబ జీవితానికి చిత్రజీవితానికి పొంతన కుదరదని భావించే పద్మిని తన వివాహానంతరం నృత్య ప్రదర్శనలు చిత్రాల్లో నటనలు పూర్తిగా మానివేయ దలిచింది వాణ్ణే శ్వర్యం ఒక్కాయనను పెండ్లి చేసుకొని త్రివేంద్రంలో స్థిరపడి యిప్పుడు ఇద్దరు పిల్లల తల్లిఅయిన పూర్వచలన చిత్ర జీవితాన్నే మరిచిపోయిన తన అక్క శ్రీమతి లలిత మార్గమే పద్మిని కూడా అనుసరించబోతున్నది.

× × ×

రాణీ సంయుక్తగా పద్మిని పృథ్వీరాజ్‌గా ఎం. జి. రామచంద్రన్‌లు నటిస్తున్న సరస్వతీపిక్చర్స్‌వారి తమిళ చిత్రం "రాణీ సంయుక్త" యోగానంద్ దర్శకత్వంక్రింద వాహినీ స్టుడియోస్‌లో తయారవుతున్నది.

× × ×

శివాజీ గణేశన్ పద్మిని ప్రధాన పాత్రలు నిర్వహించే గేవాకలర్ తమిళ చిత్రం పరుసూవారి "శ్రీవల్లి" త్వరలోనే మైసూరులో తయారుచేయబడుతుందట.

× × ×

ప్రఖ్యాత తమిళ నటుడు ఎం.ఆర్. రాధసుదర్శనం పిక్చర్సువారి "హల్లో మిస్టర్ జమిందార్"లో ఒక హేర్ కటింగ్ సెలూన్ యజమానిగా నటిస్తున్నాడు ఇందులో జెమినీగణేశన్, సావిత్రి ప్రధాన పాత్రధారులు.

ప్యార్ కి ప్యాస్

హిందీచిత్రం ప్యార్‌కిప్యాస్ ఔట్ డోర్ సీన్స్ కొన్ని మద్రాసు, మైసూరు, హైద్రాబాదులలో తీస్తారు. దర్శకుడు మహేశ్ కౌల్ అనువైన స్థలాలకోసం ప్రయత్నిస్తున్నారు. ఇది ఇండియాలో మొట్టమొదటి టెక్నికలర్, సినిమాస్కోపు చిత్రం. వహీదా రాణి, నిమి, శ్రీకాంత్, మన్ మోహన్‌లు నటిస్తున్నారు.

మగవేషంలో మధుబాల

గతవారం మోహన్ స్టుడియోస్ (బొంబాయి) లో ఒక పాట సీక్వెన్స్ షూట్ చేస్తుండగా సెట్స్‌మీద మగవేషంలోవున్న హిందీ అందాలతారను చాలమంది గుర్తించలేకపోయారు. ఆమెమధుబాల! సీక్వెన్స్ గీతా ప్రొడక్షన్స్‌వారి "యేబస్తీ మే లోగ్"లోది. ఈ సీక్వెన్స్ పూర్తిచేయడానికి వారం దినాలు పట్టింది. ఈచిత్రంలోకి కవ్వస్సునుకూడా బుక్‌చేశారు. ఇందులో ఇంకా బాలరాజ్ సహానీ, శాండ్ ఉస్మానీ, కె. ఎన్. సింగ్, ధుమల్, ములోచన మున్నగువారు నటిస్తున్నారు.

డార్జిలింగ్‌లో షూటింగు

వాసన్ హుస్సేన్ తీస్తున్న "అబ్ ప్యార్ కిసీసే హోతాహై" ఔట్ డోర్ షూటింగు డార్జిలింగులో తీయబడింది రైలులో ప్రయాణంచేస్తున్న వాయకిఆశాపరీఖ్, గురుదత్‌మీద స్వారీ చేస్తున్న వాయకుడు దేవానంద్- ఇద్దర్నీ ఒకే షాట్‌లోకి తెచ్చేందుకై వాసన్ హుస్సేన్ ప్రత్యేకంగా గౌహతీనుండి తెప్పించబడిన పెలికాప్టర్ ద్వారా, కెమెరాను నడిపించాడు. ఈ షాట్లకోసం డార్జిలింగ్, పిల్గుకిరోడ్ ఉపయోగింపబడింది: ప్రత్యేకం రైలు నడుపబడింది.

బాలల చలన చిత్రాలు

ఇండియా, అమెరికాలలో ప్రదర్శించే ధ్యేయంతో బాలల చిత్రాలను సమష్టిగా నిర్మించేటందుకు భారతీయ రచయిత ప్రచురణకర్త, కాల్పనికత్త, భారత ప్రభుత్వ చలనచిత్ర విభాగం అధ్యక్షుడు శ్రీ రంగనాథ రామచంద్ర దివాకర్, ప్రముఖ అమెరికన్ చలన చిత్ర నిర్మాతలతో కొన్ని ఏర్పాట్లు గావించారు.

టీహార్ మాజీ గవర్నర్ రేడియో మాజీ సమాచారమంత్రి అయిన దివాకర్ అమెరికా ప్రభుత్వ అతిథిగా రెండు నెలలపాటు అమెరికా సందర్శిస్తూ తన యాత్రలో చివరి వారం న్యూయార్కులో గడుపుతున్నారు. తూర్పుకోస్తానుంచి పడమటి కోస్తా వరకూ ఆయన పర్యటించి అనేక నగరాలు, పట్టణాలు సందర్శించి అనేకమంది చలనచిత్ర నిర్మాతలు, వార్తాపత్రిక ప్రచురణకర్తలు, రచయితలు, వ్యాపారవేత్తలను కలుసుకొన్నారు.

అనేక చలన చిత్ర నిర్మాతలతోనూ, వాటి సిబ్బందితోనూ తాను జరిపిన సమాలోచనల ఫలితంగా కొందరు సాంకేతిక నిపుణులు బాలల చిత్రనిర్మాణంలో సహాయపడేటందుకు భారతదేశానికి రావచ్చునని శ్రీ దివాకర్ వెల్లడిచేశారు.

న్యూఢిల్లీ బాలల చలనచిత్ర సంఘ అధ్యక్షులుగాకూడా ఉన్న శ్రీ దివాకర్ భారతదేశంలో బాలలకోసం ప్రత్యేకంగా కొన్ని కథాచిత్రాలు కూడా నిర్మించబడినవని అమెరికన్ నిర్మాతలతో చెప్పారు. భారతదేశంలోనూ, అమెరికాలోనూ బాలల జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని కథాచిత్రాలుకూడా నిర్మించాలనీ, ఉభయ దేశాల్లో వీటిని ప్రదర్శించాలనీ ఆయన భావిస్తున్నారు.

"ఇది కేవలం డాక్యుమెంటరీ చిత్రాల్లాగవుండవు; యథార్థవాదులుగా ఉంటవి. భారతదేశానికి తిరిగి వెళ్ళగానే స్క్రిప్టులు తయారు చేస్తాం. ఈ విషయమై ఇక్కడి చిత్రకళారంగంలోని వారందరూ యెంతో ఆసక్తి చూపుతున్నారు."

"హాలీవుడ్‌లోని డిస్నీ స్టుడియో అధికారులు, షికాగోలో అనేక సంస్థల వారితో ఈ చలనచిత్ర నిర్మాణం, వీటిలో అవలంబించవలసిన సాంకేతిక విధానాలను గురించి చర్చించాను" అన్నారు శ్రీ దివాకర్.

సోవియట్ దేశంలో క్రొత్త ఫిలిమ్ స్టూడియోలు

సోవియట్ దేశం వివిధ ప్రాంతాలలో యిప్పుడు అనేక ఫిలిమ్ స్టుడియోలు నిర్మింపబడుతున్నాయి.

కజకిస్తాన్ రాజధాని స్టాలిన్‌బాద్‌లో ఒక స్టూడియో నిర్మింపబడుతున్నది. దాని నిర్మాణం 1963 లో పూర్తవుతుంది. దీనికి సంబంధించిన రెండు షాండ్ స్టేజీలలో అప్పుడే పని ప్రారంభమయింది.

తాష్కెంట్, రిగా, మిన్స్క్రూబాకూ, తిబ్లిసీలలో కూడా క్రొత్త స్టూడియోలు నిర్మింపబడుతున్నాయి.

లెనిన్ ఫిల్మ్, మాస్కో గోర్కీ స్టూడియోలు ఆధునిక యంత్ర పరికరాలతో అమర్చబడుతున్నాయి.

ఎర్త్వాస్, కిషినేవ్, విల్నస్, ప్రుస్జీ, నోవోసిబిర్స్క్‌లలోని స్టూడియోల్లో క్రొత్త భవనాలు సప్తవర్ష ప్రణాళికా కాలంలో నిర్మింపబడుతాయి.

మాస్కో పాలిమేరల్లో భిన్నాభిన్న చోట వైజ్ఞానిక చలన చిత్రాలను తయారు చేసే ఒక క్రొత్త స్టూడియో నిర్మింపబడుతున్నది.

"పథేర్ పాంచాలీ"కి విన్నింగ్టన్ బహుమతి

సత్యజిత్ రాయ్ "పథేర్ పాంచాలీ"కి లండన్‌లో ప్రత్యేక విన్నింగ్టన్ ఫిల్మ్ బహుమతి ఇవ్వబడింది. డిప్యూటీ హైకమిషనరు శ్రీ టి. ఎన్. కౌర్ లండన్‌లోని స్టేజ్ రోయల్ ఫిల్మ్ థియేటరునుండి లండన్ చలన చిత్రోత్సవాలలో అక్టోబరు 30వ తేదీన శ్రీ రాయ్ తరఫున యీ బహుమతిని స్వీకరించారు. ప్రసిద్ధ న్యూస్ క్రానికల్ చలన చిత్ర విమర్శకుడు కీర్తిశేషులైన రిచర్డు విన్నింగ్టన్ గౌరవార్థం యీ బహుమతిని ఏర్పాటు చేయడం జరిగింది.

డాక్యుమెంటరీ ఫిల్మ్ నిర్మాత, డైరెక్టర్ శ్రీ ఖాసీల్ రైట్ బహుమతిని యిస్తూ, చలన చి

గోలకొండ గ్రంథాలయము

తెలంగాణ శాసనములు రెండవ సంపుటము

లక్ష్మణరాయ పరిశోధక మండలి, హైదరాబాదు వారి ప్రచురణము. 21½ పుటలు, 85 శాసనములు. 14 ఫోటో ఫలకములు. సంపాదకులు పండిత గడియారం రామకృష్ణ శర్మ గారు వెల రు. 10/-లు. దొరకుచోటు ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయము, తిలక్ రోడ్డు. హైదరాబాద్.

తెలంగాణములో చారిత్రక పరిశోధనమునకయి లక్ష్మణరాయ పరిశోధక మండలి గత 38 ఏండ్లనుండి కృషి సల్పుచున్నది. 1935 వ సంవత్సరములో తెలంగాణ శాసనముల మొదటి సంపుటము ప్రచురితమైనది. ఇప్పుడు ఇరువది అయిదేండ్ల దీక్షా విరామానంతరము శ్రీ లక్ష్మణరాయ పరిశోధక మండలివారు విశేష శ్రమతో సంకలనము చేసి తెలంగాణ శాసనముల రెండవ సంపుటమును వెలువరించారు. మా గవ్యవాదములు.

గడచిన కష్టపు దినాలలో శ్రీ శేషాద్రిరమణ కవులు పాగించిన నిరాడంబర కృషియు, 20 వ శతాబ్దపు తొలి రోజులలో ఆంధ్ర పునరుజ్జీవనోద్యమానికి అంకురార్పణచేసి పరిపోషించిన శ్రీ కొమర్రాజు లక్ష్మణ రావుగారి అవిరామ కృషికి దోహదం చేసిన శ్రీ రాజా జాయని వేంకట రంగారావు బహద్దరు వారి వితరణ బుద్ధియు ఈనాడు స్ఫురణకు వచ్చుచున్నది. ఈ దీర్ఘ కాలములో లక్ష్మణ రాయ పరిశోధక మండలికి గౌరవ కార్యదర్శిగానుండి ఈ మహా కార్యమును అభిమాన పూర్వకముగ చేపట్టి, జయప్రదముగ నిర్వహించిన ఆదిరాజు వీరభద్రరావుగారు ఎంతయు అభినందనీయులు.

ఈ రెండవ సంపుటముయొక్క నిర్మాణము ఆకర్షకమై చూడ ముచ్చటగా నున్నది. దక్షిణ భారత చరిత్రను-అందు ముఖ్యముగా తెలంగాణ చరిత్రమును అవగతం చేసికొనుటకై అత్యావసరమయిన గ్రంథములలో ఇది ఒకటి.

మొదటి మూడు శాసనములు పులికేశినుండి విజయాదిత్యునివరకు రాజ్యమేలిన బాదామి చాళుక్య వంశీకులకు సంబంధించినవి. వీటిలో హర్షుని ఓటమి గూడ పేర్కొనబడ్డది. ఇంతే కాక, విక్రమాదిత్యుడు, పల్లవచోళ పాండ్య కేరళ రాజులమీద సాగించిన సాహసోపేతమైన దండయాత్రలు కూడ ఉల్లేఖింపబడినవి.

తరువాత అయిదు శాసనములు రాష్ట్రకూటులకు చెందినవి. రెండవ గోవిందుడు, ప్రభూత వర్షుడుఅతని సోదరుడు ధారావర్షుడను నామముతో బరగు ధ్రువుడు, కవి వల్లభుడు, ఇతని కొమారుడగు మూడవ గోవిందుడు, అమోఘ వర్షుడు (814-877) వీరందరు చేసిన దాన చరంచర ఈ శాసనములలో ఉదాహరింపబడినది. కాశీపేటయందలి అమోఘ వర్షుని శాసనమువలన ఆంధ్ర రాష్ట్రములో రాష్ట్ర కూటుల పాలనాధికారము ఎట్లు స్థిరపడినదియు స్పష్టమగును. వీటియందు పేర్కొనబడిన చాళుక్య వినయాదిత్యుడు బాదామి వినయాదిత్యునికంటె వేరొకడని తెలుపుచున్నది. బహుశః చాళుక్య వినయాదిత్యుడు తూర్పు చాళుక్య వంశీయుడై ఉండవచ్చునేమో!

ఇకపోతే, మిగిలిన 41 శాసనములు 11,12 శతాబ్దులనాటి కల్యాణి చాళుక్యులకు చెందినవి. ఈ శాసనములలో ఆనాటి రాజులు, సేనానులు గావించిన దానముల ప్రసక్తియు, చోళ-చాళుక్య చక్రవర్తుల పోరాటపు ఉదంతములును వివరింపబడినవి-సత్యాశ్రయ (క్రీ. శ. 1008), మూడవ జయసింహ, జగదేకమల్ల (1015-1042), మువ్వురు చోళ రాజులపై దండెత్తిన మొదటి సోమేశ్వర త్రైలోక్యమల్లుడు (1068), రెండవ సోమేశ్వరభువనైకమల్లుడు (1076), ఆహవ విక్రమాదిత్యుడు, త్రిభువనమల్లుడు(1076-1126)-వీరందరి ప్రసక్తి గూడ ఈ 41 శాసనములలో తేబడినది.

గ్రంథాంతమునగల తెలుగు, ఇంగ్లీషు సూచికల సంఖ్యను వివరించుటలో స్వల్ప దోషమొకటి కొట్టినది. సూచికలో అచ్చయిన 38,39,40,41 సంఖ్యలను పాఠకులు 40,38,41,39 గా సవరించి చదువుకొనవలసియున్నది. విడుదల కాని ప్రతులకు తప్పొప్పుల పట్టికను చేర్చవగును.

కాల చుర్యులనాటి రెండు శాసనములు క్రీ. శ. 1178 నుండి 1183 వరకు రాజ్యమేలిన ఆహవమల్లుని గూర్చి అభివర్ణించును. రెండింటిలో ఉదాహరింపబడిన శక సంవత్సరం ఒకటేనని భావింపవలసి యున్నది. "ఇండియన్ ఎఫెమిరీస్" సంపుటములను పరిశీలించి, ఈ శాసనములలో పేర్కొనబడిన సంవత్సరము, మాసము, తేదీ మొదలుగాగల వివరములు సరియైనవో కావో కనుగొనడం ఎంతైనా అవసరం గూడా. అవి సరైనవి కానిచో, వాటిలో కొన్ని తప్పుడు శాసనములై ఉండుట కూడ సంభవమే.

కాకతీయుల శాసనము లిందులో 14 కలవు. మొదటిది క్రీ శ. 1096 నాటిది. దీనియందు చేతరాజు, చాళుక్య ప్రభువైన అరవ విక్రమాదిత్య త్రిభువన మల్లుని సామంత రాజుగా పేర్కొనబడి యున్నాడు. తక్కిన 3. శాసనములు రుద్రదేవునకు (1163-1199), గణపతి దేవునకు (1199-1260) సంబంధించినవి. మిగిలిన నాల్గింటిలో ఒక శాసనము "వర్ధమానపురము"వద్ద నున్నది. ఇది 1240 సంవత్సరము నాటిది. దీనిలో గణపతి దేవునిఆధిక్యము వివరముగా ఉగ్గడింపబడ్డది. మరి 6 శాసనములు ప్రతాపరుద్రుని గూర్చి తెలుపునవి. వీటిలో ఒకటి క్రీ. శ. 1312 నాటిది. మరొకటి 1320 నాటిది, ఈ రెండింటియందు ప్రతాపరుద్రుని యొక్కయు అతని సేనాపతుల యొక్కయు దానముల ప్రసక్తి కానిరాబడినది.

6 శాసనములు విజయనగర రాజ్యమును గూర్చి వివరించునట్టివి. మొదటిది క్రీ. శ. 1467 నాటి రాగి రేకు శాసనము. ఇది మల్లికార్జున ప్రభువు ఆజ్ఞానుసారము తయారయినది. కాని మల్లికార్జునుడు 1465 లో మరణించగా (అతని కుమారుడు మైసరయి నందున) అతని సోదరుడు విరూపాక్షుడు 1465 లో పట్టాభిషిక్తుడయ్యెను. ఈ శాసనము ఇంకను పరీక్షించి సరియైనదో కాదో తేల్చవలసి యున్నది. రెండవ, మూడవ శాసనములు ముఖ్యములైనవి. రాయచూరి యుద్ధమందు శ్రీకృష్ణ దేవరాయలు సాధించిన ఘన విజయము విందు పేర్కొనబడినవి. తదితర శాసనములో కృష్ణరాయలో, అతని అధికారులో గావించిన స్వల్ప దానములను గురించి పేర్కొనబడి యున్నది.

ఇతర శాసనములను పేరుతో 14 శాసనములు కలవు. వీటిలో ఒకదానియందు దేవగిరి యాదవరాజులగు భిల్లమర, మొదటి జైత్రపాలుడు, సింఘుని, రెండవ జైత్రపాలుడు, కృష్ణ, మహాదేవ, రామచంద్ర (క్రీ. శ. 1271-1309) ప్రభువులయొక్క వంశావళి వివరింపబడ్డది.

ఈ శాసనములలో చివరి కాలమునకు చెందినది మక్తల శాసనము. ఇది క్రీ. శ. 1815 నాటిది. ఇందు మలహారి మార్తాండ బాలాజీరావు మహారాజుచే నిర్మితమయిన దేవాలయ ప్రసక్తి కలదు.

గ్రంథము చివర శాసనముల పట్టిక, వాటికి సంబంధించిన వివరములు-స్థల, కాల విశేషములు, వాటిని నిర్మించిన ప్రభువుల నామములు, వాటియందలి భాష, అందలి పారాశములు ఇరవై పుటలలో ఇంగ్లీషు ప్రకటింపబడినది. తెలుగు భాషా పరిజ్ఞానము అల్పముగాగల పరిశోధకులకు ఈ ప్రకటనము మిగుల సహాయకారియై గ్రంథము యొక్క విలువను గూడ ఇనుమడింపజేసినది. ఆ కాలమునాటి కన్నడ, తెలుగు, సంస్కృత లిపులు చిత్రింపబడిన 8 శాసనముల ఫలకములు గూడ ఇందు పొందుపరుపబడినవి. శాసనములలో వాడబడిన మత సంబంధపు సాంకేతిక ముద్రా చిహ్నములు-సూర్యుడు, చంద్రుడు, శంఖము, చక్రము, లింగము, పాదపట్టము, నంది, వలయ పంక్తులు, పాద చిహ్నములు మున్నగునవి 172 వ పుటలో చిత్రింపబడినవి.

ఇట్టి ఉద్గ్రంథాన్ని ప్రజలకందించి మహోపకారం చేయుటలో లక్ష్మణ రాయ పరిశోధక మండలి వారికి తోడ్పడి, సమర్థతతో నిర్వహించిన సంపాదక మహాశయులు శ్రీ పండిత గడియారం రామకృష్ణశర్మగారెంతయు అభినందనీయులు.

ఇవికాక మరెన్నో శాసనములు ఆంధ్రప్రదేశములోని జిల్లాల మారుమూలలయందు చెదురువాటుగా నున్నట్లు తెలియుచున్నది. సదాచార కార్యక్రమము నారు పురాతత్వ శాఖాధికారులు ఆసక్తితో ఆ శాసనములను వెలికితీసి, వాటియందలి అమూల్యాంశములను ఆంధ్ర ప్రజలకెరుక పరచెదరని ఆశిస్తున్నాము.

(శిరుగూరి హనుమంతరావు)

భాగ్యోదయ పత్రిక

వెల 8 అణాలు-షేజీలు 28. ప్రాప్తి స్థానము రామ్‌మందిర్ ఖర్గపూర్ (మిడ్నాపూర్ జిల్లా). పండిత శ్రీ భాగ్యవిధాత సంపాదకత్వాన వెలువడే జ్యోతిర్విషయక మాస పత్రిక తొలి సంపుటి తొలి సంచిక మా కార్యాలయమునకు చేరినది. 4-8-1980 నుంచి 3-9-1980 వరకు రానులవారీగా మాస ఫలములు ఈ సంచికలో ఇవ్వబడినవి. మరియు ఏయే తేదీలలో ఏయే సంఘటనలు మంచిగాని-చెడుగాని సంభవించనున్నవో ఆ విషయములు కూడ సమగ్రముగా యీయబడినవి. ఆంధ్ర రాష్ట్రమునకు సంబంధించిన భవిష్యత్తు కూడ వివరింపబడినది. ఉద్యోగస్థులు, వర్తకులు, వైద్యులు ఒకరనేల అందరును ఈ పత్రికవల్ల మేలు పొందగలరు. మున్ముందు ఈ పత్రికలో అనేక విషయములు విపులముగా ప్రచురింపగలరని ఆశిస్తున్నాము. కాని 28 పేజీలకు 8 అణాలు అనేది కొంత అసంతృప్తిని కలిగిస్తున్నది.

పిల్లల శిక్షణా సమస్యలు:

రచన: శ్రీ కె. వేదాంతాచారి: ప్రచురణ: శాస్త్ర విజ్ఞానము, చరిత్ర తెలుగు-ఉర్దూ అకాడమీ, హైదరాబాద్, 212 పేజీలు వెల రు. 3.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మానసిక శాస్త్రవేత్త శ్రీ వేదాంతాచారి తెలుగులో వ్రాసిన యీ పిల్లల మానసిక శాస్త్ర గ్రంథంలో పిల్లల పెంపకం విషయములో తలిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరింపబడినవి. మన దేశంలో పిల్లల పెంపకం విషయమై తగు శ్రద్ధ గైకొనబడటంలేదు. ఉత్తమ పౌరులుగా, విజ్ఞులుగా రూపొందాలంటే బాల్యంనుండే పిల్లల్ని ఆధునిక శాస్త్ర పద్ధతులలో పెంచి వారి మానసిక వికాసానికి దోహదం చేయవలసి ఉంటుంది. అందుకుగాను వారి పరిస్థితి, మనస్తత్వాన్ని తలిదండ్రులు గమనించి తదనుగుణంగా వ్యవహరించాలి. ఇందుకు యీ గ్రంథం ఎంతగానో తోడ్పడుతుంది. అంతటి చక్కటి శాస్త్రీయ గ్రంథాల్ని ప్రచురిస్తున్న అకాడమీవారు, యిలాంటి ఉత్తమ గ్రంథాల్ని తెలుగులో వ్రాసిన శ్రీ వేదాంతాచారిని అభినందించితీరాలి.

అలసిన గుండెలు:

కథల సంపుటి, శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి రచన. 160 పేజీలు వెల రు. 2. ప్రతులకు విద్యోదయ పబ్లిషర్స్, కడప అని వ్రాయాలి.

ఇందులో 12 చక్కని చిన్న కథలున్నవి. పరిస్థితులకూ, వ్యక్తులకూ మధ్య సంఘర్షణ వీటిలో చక్కగా వర్ణింపబడింది. సంఘంపై విమర్శ యిందులో ఎల్లెడలా కనిపిస్తుంది. ఒక్క కథను చదవడం మొదలుపెడితే అన్ని కథలూ పూర్తి చేయనిదే పుస్తకాన్ని విడవలేనంత చక్కటి శైలి, వ్యర్థపదంలేని సహజమైన భాష, కథ చెప్పడంలో సూటిదనంతో యీ కథలు ఆకర్షించగలవు.

శ్రీ రామచంద్రారెడ్డి సమర్థుడైన కథకుడుగా వీటిద్వారా నిరూపించుకొన్నారు.

వ్యాధి నివారణకు పారిశుధ్య ఆవశ్యకత

ఈగల బాధకు ప్రతిక్రియలు

ఈగలు బహు ప్రమాదకరమైనవి అని నిరుపద్రవమైనవనుకోవడం చాలా పొరపాటు. ఎందుకంటే ఈ ఈగలు గ్రహణి, రక్తవిరేచనాలు, టైఫాయిడ్, కలరావంటి నానా రకాలవ్యాధుల్ని ప్రజలలో వ్యాపింపజేస్తూ వుంటాయి.

వ్యాధుల్ని ఇవి వ్యాపింపజేసే విధానం ఇది. ఈగలు దేనిని పడితే దానిని అది ఆహారమేగాని మలమూత్రాది అశుద్ధాలేగాని యభేధ్యంగా భక్షిస్తాయి. ముఖ్యంగా వాటికి మానవుల పురీషం అంటే పశువుల పేడ అంటే ఉమ్మి, శ్లేష్మం, చెత్త చెదారాలంటే బహుప్రీతి. ఈగల శరీరాలకు వెంట్రుకలుండి కాళ్లు బంకగా వుండటం మూలముగా, వాటికి మలం అంటుకొని ఆ మలం సర్వేపర్వత వాటితో పాటు వ్యాపిస్తూ వుంటుంది. అవి మలంమీద వాలివచ్చి తిరిగి మన ఆహారంమీద వాలినప్పుడు మలంలోని విషక్రిములు వాటిద్వారా ఆహారంలోకివచ్చి దానిని విషకలుషితం చేసివేస్తాయి.

ఈగలు గట్టిగావుండే ఆహారపదార్థాలను తినలేవు.గట్టిగావుండే పదార్థం దొరికినప్పుడు దానిమీద అవి వమనం చేసి బాగా మెత్తపడేదాకా దానిమీద తొక్కితందనాలు ఆడతాయి. మళ్ళీ అదంతా లోపలికి పీల్చేస్తాయి. ఇంకోటి ఏమిటంటే ఈగలు ఆహారం తినేప్పుడే మల విసర్జన కూడా చేస్తాయి. అంటే వాటిద్వారా అసంఖ్యాకమైన క్రిములు ఆ ఆహార పదార్థంలోకి వచ్చి పడతాయన్నమాట.

ఈ రకం ప్రమాదాన్ని నివారించడానికి అసలు ఈగలు పుట్టకుండా చేయడమే ఉత్తమమార్గం. చెత్తచెదారాలు తడిగా వుండే మానవ పురీషం, గొడ్డు పేడ, ఈగలు గ్రుడ్లు పెట్టుకోడానికి ఎంచుకొనే ముఖ్యమైన స్థావరాలు. అతి ఉష్ణంగాగాని,అతిశీతలముగాగాని లేని ప్రాంతాలలో ఈగలు ఏడాది పొడుగునా మమ్మరంగా ఉంటాయి. శీతాకాలపు తీవ్రంగావుండే ప్రాంతాలలో అవి ముఖ్యంగా ఫిబ్రవరినుంచి మే వరకు, ఆగస్టునుంచి సెప్టెంబరు వరకు తరచుగా కన్పిస్తూ ఉంటాయి. తినడానికి ఆహారం గ్రుడ్లు పెట్టడానికి మలం ఎక్కడఉంటే అక్కడల్లా అవి ప్రత్యక్షం అవుతూ వుంటాయి. ఎప్పుడూ జామ్మని ఎగురుతూ ఆహారం కోసం కనిపించిన దానినల్లా తడిమి చూస్తూ తన మలాన్నీ తరుచూ మానవ మలాన్ని వాలిన చోటల్లా వదులుతూ అవి స్వైరవిహారం చేస్తాయి.

గ్రుడ్లు

ఆడ ఈగ ఒక్కొక్క తడవకు 100 లేక 150 గుడ్ల చొప్పున మొత్తం ఐదారు తడవల్లో 800 నుంచి 900 దాకా గ్రుడ్లు పెడుతుంది. ఈగ గ్రుడ్లు తెల్లగా కోడిగుడ్డు ఆకారంలో ఉంటాయి. అంగుళంలో 20వ వంతు ఉంటుంది వీటి పరిమాణం. తేమగా ఉండే చెత్త చెదారపు కుప్పలమీద పనుళ్ళలోను, రంధ్రాలలోను ఈగలు యీ గ్రుడ్లను పెడతాయి.వీటికి గ్రుడ్లు పెట్టడానికి పనికివచ్చే స్థలాలలో కల్లా అమోఘ్యం చాలా అనుకూలమైనది. 8 లేక 24 గంటల తర్వాత తెల్లని, కాళ్లులేని శంఖు ఆకారం గల పురుగులు గుడ్లలోంచి బిలబిలా బైటికి వస్తాయి. ఈ పురుగు ఒక్కొక్కటి దాదాపు అరంగుళం పొడవుంటుంది.

మూడు రోజులపాటు ఆ మలాన్నే భుజిస్తూ యీ పురుగులు పెరిగి పీపా రూపంలో తయారై, భూమిలో 4 లేక 5 అడుగుల లోపలికి చొచ్చుకుపోయి, తర్వాత మరికొన్ని రోజులకు అవి పైకి వస్తాయి. అప్పుడు వాటి పరిమాణం అంగుళంలో నాలుగో వంతుఉంటుంది. మరో మూడు రోజులకు రెక్కలు వచ్చిన ఈగగా తయారై పైకి లేచిపోతుంది.

ఉష్ణం, తేమ, ఆహారం అన్నీ తగు పరిమాణంలో లభ్యం అయినప్పుడు గ్రుడ్డు ఈగగా తయారవడానికి ఐదు రోజులకన్నా ఎక్కువ పట్టదు. కాని మామూలుగా యీ పరిణామము పూర్తి కావడానికి 8 మొదలు 20 రోజులదాకా పడుతూ ఈ ఈగపిల్ల తాను పుట్టిన నాలుగు రోజులల్లా గ్రుడ్లు పెట్టడానికి సిద్ధమవుతుంది. వేసవిలో ఈగ జీవిత పరిమాణము నమూరు నెల, శీతాకాలంలో ఐతే అది మరికొంత కాలం ప్రకటపడ్డు.

ముసికాలలో చాలా భాగము పుట్టిన చోటనే ఉంటూఉంటాయి. కాని తక్కినవి బహుదూరం యాత్రలు చేస్తూఉంటాయి. కొన్ని రకాల ఈగలు పుట్టినచోటునుంచి మామూలుగా నాలుగు మైళ్ళ దూరము వలస పోతూఉంటాయి. ఒక్కొక్కప్పుడు ఇవి 20 మైళ్ళదాకా కూడా వస్తూఉండడం కద్దు.

ఈగల నివారణకు చర్యలు

ఈగల బాధను నివారించడానికి రెండు రకాల చర్యలను తీసుకొనవచ్చును:

1. ఈగలు ఉత్పత్తి కాకుండా చూడడం.

2. ఈగల బాధనుంచి ఆత్మసంరక్షణకు చర్యలు తీసుకోవడం.

పశువుల కొట్టాలలో పేడ,మూరగు పేరుకొనిస్తే ఈగల సంతతి పెరిగి, చుట్టుపట్ల ఇళ్లల్లోకి, భోజనాలల్లోకి మునురుకుంటాయి.

కొన్ని చిన్న చిన్న ఉపాయాలు అవలంబిస్తే ఏ ప్రాంతంలోనైనా, ఈగల ఉత్పత్తిని పరిమితం చేయవచ్చును. లేదా పూర్తిగా నివారించవచ్చును. ఆ ఉపాయాలు లేదా పద్ధతులు ఇవి:-

1. పెద్దలు, పిల్లలు ఎక్కడంటే అక్కడ దొడ్డికి వెళ్ళకుండా చూడడం; మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకుంటూ వాటిని పరిశుభ్రంగా ఉంచడం.

2. గొడ్ల పేడను ఇళ్ళప్రక్కన పోసుపెట్టకూడదు. ఏరోజుకారోజు కొట్టాలు బాగుచేసి, పేడను పొలాలకు తరలించడమో లేక ఎరువు తయారుచేసే గోతులలో పూడ్చిపెట్టడమో చెయ్యాలి.

3. కసవు, చెత్త చెదారం మొదలైనవి వెయ్యడానికి డబ్బాలు పెట్టాలి. రోజూ ఈ డబ్బాలలోని చెత్తను తీసుకుపోయి ఎరువును లేదా కంపోస్టును తయారు చేయడానికి త్రవ్విన గోతులలో పడేస్తూ వుండాలి.

ఎరువుపోగులు లేదా పేడపోగులు యెక్కడ వున్నప్పటికీ, దానిమీద కొత్త పేడ తెచ్చివేసినప్పుడల్లా ఒక పొరతో ఆపోసుమీద మట్టూ గట్టిగా కొట్టి దానిని అదిమి పైన మట్టి పరవాలి. చెత్తచెదారాన్ని వీలైతే తగులబెట్టవచ్చును. కాని ఇది అన్నిచట్లా అన్నివేళలా సాధ్యంకాదు. భోజన పదార్థాలమీద ఈగలు వాలకుండా వాటికి తగు ఆచ్ఛాదన కల్పించవచ్చును.

ఈగలను హతమార్చాలి

ఈగలు ఎక్కడ కన్పించినా వాటిని హతమార్చడం మంచిది. కనిపించినప్పుడు నిర్దాక్షిణ్యంగా వేలవేసి కొట్టి చంపండి. వాటికి పెరిగేందుకూ మళ్ళీ పిల్లలు పెట్టేందుకూ మరికాస్త అవకాశమివ్వరాదు. మీ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోగలందులకై ఈక్రింది అంశాలను జ్ఞాపకం పెట్టుకోవడం మంచిది:-

1. ఈగలు వ్యాధుల్ని వ్యాపింపచేస్తాయి. వాటిని నిర్మూలించడం మన విధి.

2. ఈగలు పిల్లలు పెట్టడానికి అనువైన స్థలాలు అంటూ చుట్టుపట్ల ఎక్కడా లేకుండాచేసి వాటి సంతానోత్పత్తిని అరికట్టాలి. కుళ్ళిపోయే చెత్తాచెదారం అంతా అది జంతు సంబంధమైనా, కాక సంబంధమైనా ఈగలు పెరగడానికి అనువైన స్థావరాలే.

3. ఖాద్యాలమీదా పానీయాలమీదా వళ్ళాలు బోర్లించి ఈగలు స్పృశించడానికి వీలులేకుండా తగు కాపుదలలు చేయాలి.

4. అశుద్ధం ఈగలకు అనువైన నెలవు గనుక పరిశుద్ధమైన మరుగుదొడ్లు ఏర్పాటుచేసుకొని వాటిని వాడుకోవాలి.

5. పరిశుభ్రమైన గృహం, పరిశుభ్రమైన పరిసరాలు - ఇదే ఈగలబాధకు ఉత్తమమైన నివారణోపాయం.

పరిశుభ్రత వుంటే ఈగలువుండవు.

ఆనంద కుమారస్వామి

ఆయనది శిల్ప జగత్తు.

ఇరవయ్యారు సంవత్సరాల వయసులోనే ఆనంద కెంటిష్ కుమారస్వామి పైన పెద్ద బాధ్యత పడింది. సింహళంలో ఖనిజ సంపద పరిశీలన కార్యక్రమానికి నాయకత్వం వహించవలసి వచ్చింది. అప్పుడే లండన్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడైనాడు. భూగర్భశాస్త్రం అతని ప్రత్యేక పఠనాంశం. మూడు సంవత్సరాలపాటు సింహళంలో శిలామయ ప్రాంతాలలో పరిశోధనలు గావించి డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ సంపాదించాడు.

ఆనంద కుమారస్వామి తల్లి బ్రిటిషు స్త్రీ. తండ్రి హిందువు. జన్మస్థానం కొలంబో. అమెరికాలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నాడు. ఈ యువకునిలో ఎన్నో శక్తియుక్తులు దాగి ఉన్నవని మిత్రులు భావించినప్పటికీ భారతీయ కళలమీద ఇంత గొప్ప ప్రామాణికుడౌతాడని ఊహించి ఉండరు. వేదాంతం, మతధర్మాలను కూలంకషంగా అధ్యయనం చేసినవాడు. అమెరికా, భారత దేశాలమధ్య సాంస్కృతిక వారధి నిర్మించినవాడు.

సింహళంలో భూగర్భ పరిశీలనలు ముగించిన తర్వాత ఆనంద కుమారస్వామి 1906 లో తొలిసారిగా భారతదేశం సందర్శించాడు. సాధారణంగా విదేశీయుల్ని మంత్రముగ్ధుల్ని చేసే భారతీయ కళాసంపద చూచిన యీ యువశాస్త్రవేత్త తన్మయుడైనాడు. తాను అంతవరకూ శ్రమించిన భూగర్భశాస్త్ర రంగాన్ని వదిలిపెట్టి పూర్వ భారతీయ కళాకారుల కళాఖండాలను సేకరించడం వారి కళా వైదగ్ధ్యాన్ని అవగాహన చేసుకోవటం ప్రారంభించాడు. 1910 నాటికల్లా కళారంగంలో కొంతవరకు పేరు ప్రఖ్యాతులు గడించగలిగాడు. యు. పి. లో ఒక ఎగ్జిబిషన్ నిర్వహణలో కళావిభాగాన్ని ఈయనకు అప్పగించటం జరిగింది. కలకత్తాలో ఈయన భారతీయ కళపై చేసిన ఉపన్యాసాలు సదస్యులను ఆశ్చర్య చకితుల్ని చేసినవి. భారతీయ కళోద్ధారకులలో ఆనంద కుమారస్వామి ఒకరని డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని బోలిన ప్రముఖులు భావించారు.

1917 లో ఆనంద కుమారస్వామి భారతీయ కళాఖండాలు కొన్నింటిని సేకరించి అమెరికాకు కొనిపోయారు. అమెరికన్ కళాకేంద్రంగా చిరకాలముగా విలసిల్లుతున్న బాస్టన్‌లోని లలిత కళల మ్యూజియమ్ ఆయన దృష్టిని ఆకర్షించింది. 1870 లో బాస్టన్ కళాకేంద్రం నిర్మాణం జరిగింది. తదాదిగా ఇది అమెరికన్ కళాకేంద్రాలకు మకుటాయమానంగా భాసిల్లుకున్నది. ఆనంద కుమారస్వామిని ఈ కళా కేంద్రానికి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. భారతీయ, పారశీక, మహమ్మదీయ కళలలో రీసెర్చి ఫెలోగా ఈయన్ను నియమించారు. ల్యూసారక్ స్టయిక్‌ను వివాహమాడాడు. 70 వ ఏట-1947లో మరణించేవరకూ ఆనంద కుమారస్వామి అమెరికాలోనే స్థిరపడి వున్నాడు. అంటే ముప్పై సంవత్సరాలపాటు అమెరికన్ పౌరుడుగా జీవించాడన్న మాట. బాస్టన్‌కు 12 మైళ్ళలోవున్న ప్రశాంతమైన నిథమ్‌లో నివసిస్తూ కళారాధన చేశాడు.

ఆనంద కుమారస్వామి అనేక రంగాలలో అనేక విజయాలుసాధించగలిగాడు. బాస్టన్ కళా కేంద్రంలో భారతీయ కళాఖండాలకు ప్రముఖ స్థానం కల్పించటం ఆయన విజయాలలో ప్రధానమైనదిగా పరిగణింపవచ్చును. సంవత్సరాల తరబడి ఆయన సాగించిన అనవరత కృషి ఫలితంగా ఎన్నో కాంస్య ప్రతిమలు, పూర్వ యుగపు జేగురుమట్టిరాళ్లు, పింగాణీ వస్తువులు, పురాతన నగ, నాణ్యాలు, శిల్పాలు, రాజపుత్ర, మొగల్ వర్ణచిత్రాలు, వ్రాతప్రతులు, చిన్న చిన్న చిత్రాలు ఎన్నింటినో సేకరింపగలిగాడు. బాస్టన్ మ్యూజియంలో చైనా, జపాన్ విభాగాలలోనూ భారతీయ కళా విభాగంలోనూ ఉన్నంత ప్రాచ్యదేశీయ కళా సంపద ప్రపంచంలో మరెక్కడా లేదని చెప్పవచ్చును. ఈ మ్యూజియంలోని భారతీయ కళాఖండాలను వివరించే అందమైన కేటలాగ్‌ను నాలుగు సంపుటాలలో ఆనంద కుమారస్వామి రూపొందించాడు.

కుమారస్వామి ఇంకా పలు గ్రంథములు రచించాడు. వాటిలో బౌద్ధ ధర్మశాస్త్రం, శివ తాండవం, (భారతీయ నృత్య కళ అంతరార్థ వివరణ) వేద సారం, భారతీయ- ఇండోనీషియన్ కళల చరిత్ర, హిందూ, బౌద్ధ పురాణాలవంటివి ఆయన మేధాసంపత్తికి, పాండిత్యానికి శాశ్వత చిహ్నాలు.

భారత-అమెరికాల మధ్య సద్భావ పాదనా రంగంలో ఆనంద కుమారస్వామి ప్రముఖ భూమిక నిర్వహించినవాడు. అమెరికా-భారత దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పే లక్ష్యంతో 1924లో ఈయన న్యూయార్కులో భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని స్థాపించాడు. 1938 లో భారత స్వాతంత్ర్య సముపార్జనకు ఏర్పడిన జాతీయ సంఘానికి ఆయన అధ్యక్షుడైనాడు. దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉండేది.

తనే తొలి జీవితపు శాస్త్ర శిక్షణ కారణంగా అబ్బిన విద్యత్ ఆదర్శాలను విడనాడకుండా ఆనంద కుమారస్వామి జీవితం, కృషి కళా రంగపు అవధులు అధిగమించినవి. కళ, మానవ జీవితపు ఉత్తమ ఆశయాలను ఉద్దీపింపజేసే మహత్తర తత్త్వమని ఆయన నిరూపించాడు. ఆయన ఒకసారి ఇట్లా వ్రాశాడు:

"మానవ సంస్కృతిలో భిన్నత్వం ఉన్నప్పటికీ, దానికి భాషాభేదము లేదు. అది ఒకే తత్త్వం. అది భాషా భేదాలను అధిగమించిన విశ్వజనీన భావన".

ఆనంద కుమారస్వామి అమెరికాలోనూ జన్మించలేదు. భారతదేశంలోనూ జన్మించలేదు. అయితే యీ రెండు దేశాలకూ ఈయన గర్వకారణంకాడు. ఈ రెండు దేశాల విభిన్న మార్గాల మధ్య ఈయన అగ్రుత్తమేధా సంపద వృద్ధి కావటమే అందుకు కారణం.

---జాన్ డి. టిక్.

భవిష్యదభ్యుదయానికి అతి ముఖ్యమైన ప్రాజెక్టు

భోపాల్‌లోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి ప్రధాన మంత్రి నేడు ప్రారంభోత్సవం జరుపడంతో స్వయం శక్తి పూరితమైన ఆర్థిక వ్యవస్థ సాధన కృషిలో మరొక అడుగు ముందుకు వేయడం జరిగింది. ఇప్పటి వరకూ మనం విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న విద్యుత్ పరికరాలు యిక దేశంలోనే ఉత్పత్తి కాగలవు.

భారత దేశంలో పారిశ్రామిక పురోభివృద్ధికి అవరోధంగా వున్న విద్యుచ్ఛక్తి కొరత ఈ ఫ్యాక్టరీ చాల వరకూ తీర్చగలదు. తృతీయ ప్రణాళికాకాలం ఆఖరుకు ఈ ఫ్యాక్టరీ పాలుకు 10 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగల పరికరాలను తయారు చేయగలదు. ద్వితీయ ప్రణాళికాకాలంఆఖరుకు దేశంలో 58 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలసామర్థ్యంమాత్రంలభించగలదు. ఆ కీర్తా భోపాల్ ఫ్యాక్టరీ మన భవిష్యత్ అభ్యుదయానికి అతి ముఖ్యమైనది.

తొలి పంచవర్ష ప్రణాళిక చివరలోనే భోపాల్ ప్రాజెక్టు నెలకొల్పాలన్న ఉద్దేశ్యం కలిగింది. ఆ ప్రాజెక్టు సలహాదార్లయిన మెస్సర్సు ఆసోసియేటెడు ఎలక్ట్రికల్ ఇండస్ట్రీనువారు 1956 నవంబరులో సవివరమైన ప్రాజెక్టు నివేదికను తయారుచేయడానికి రూపం ఏర్పర్చారు. అయితే విదేశమారక ద్రవ్య సేకరణ ఇబ్బందులు అడ్డం వచ్చాయి. బ్రిటిషు బ్యాంకుల నుంచి 2.72 మిలియన్ పౌనుల ఋణం కోసం ఒక ఒప్పందం కుదుర్చుకోబడింది. ఆ లోపుగా సాంకేతిక సిబ్బందికీ శిక్షణ సౌకర్యాల కల్పనకు కృషిచేసి ఒక శిక్షణ పాఠశాలనూ, ఒక కర్మాగారాన్ని నిర్మించడానికి పూనుకున్నారు.

మొదట్లో నిర్ణయించిన ప్రకారం ఆ ప్రాజెక్టు క్రింద ఒక పిప్పు పని చేస్తేనే 12½న్నర కోట్ల రూపాయల విలువగల పరికరాలు తయారు చేయవలసి వున్నది. అయితే విదేశ సహాయం కొరతవల్ల ఉత్పత్తిని తగ్గించవలసివచ్చి ఆ ప్రాజెక్టును మూడు దశలలో నిర్వహించడానికి నిర్ణయించబడింది. మొదటి దశ నిర్మాణానికి అక్కడ చిన్నపట్టణం మినహాగా 21.46 కోట్ల రూపాయల వ్యయం కాగలదని నిర్ణయించారు. పోలీసా 8.25 కోట్ల రూపాయల విలువగల పరికరాలు ఉత్

హైద్రాబాద్ పిలుపు

(హైదరాబాద్‌లో వేళల మార్పును గమనించండి)

మీ బాధల నివారణ కొఱకు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

ఇంగ్లాండులోని రాజకీయపార్టీలు

నిర్వహణ విధానాల అవగాహన చేసుకొనేందుకు

భారత ప్రతినిధివర్గం

కొత్తఢిల్లీ, నవం 8

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సర్దార్ దర్బార్ సింగ్ కాంగ్రెస్ పార్టీయొక్క మరో ముగ్గురు ముఖ్యులు ఇంగ్లాండులోని వివిధ రాజకీయ పార్టీల నిర్వహణ విధానాన్ని అవగాహన చేసుకొనే నిమిత్తం లండన్‌కు వెళ్ళారు.

బ్రిటిష్ ప్రభుత్వ ఆహ్వానంపై వెళ్ళుతున్న ఈ ప్రతినిధివర్గం ఆ దేశములో నాలుగు వారాలపాటు ఉంటుంది.

రు. 5/- లకు రేడియో



ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. లేనియెడలడబ్బువాపసు. నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar



జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండర్ నోటీసు

నెం. 31/TP 3/60-61 తేది. 2-11-1960

నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్ర ప్రదేశ్, కేంద్ర ప్రభుత్వము లేక ఇతర రాష్ట్ర ప్రభుత్వములలో రిజిష్టరయిన (A&B) కంట్రాక్టర్ల నుండి దిగువ పనుల నిర్వహించుటకు, సీల్డు టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డామ్ డివిజన్ నెం. II, నాగార్జునసాగర్ డామ్, విజయపురి సౌత్ మిర్యాలగూడ తాలూకా, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు 25-11-1960 సా॥ 4-0 గం॥ వరకు ఆందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-15 గం॥ తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాక్యుమెంట్లు పై కార్యాలయము నుండి 14-11-60 నుండి 24-11-60 వరకు ఆఫీసు పనివేళలలో సెట్టుకు రు. 5-10 చెల్లించి పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	డిపాజిట్ చెల్లించ వలసిన మొత్తము	పూర్తిచేయ వలసిన గడువు	కాంట్రాక్టు స్వరూపము
1	2	3	4	5
1.	సి హెచ్. 126. 175 వరకు సి హెచ్. 126. 70 వరకు ఇ ఎల్ + 855.00 తదుపరి డామ్ పునాదుల త్రవ్వకము.	రు. 1610/-	2 మాసములు	K-2.

ఆగిల్యరీ నర్స్-మంత్రసానుల కోర్సు

ఆంధ్రప్రదేశ్.

ఆగ్జిల్యరీ నర్స్- మంత్రసానులుగా శిక్షణ పొందడానికై స్త్రీలనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ శిక్షణ 1961 జనవరి 1వ తేదీన ప్రారంభింపబడుతుంది.

1. కనీస విద్యాయోగ్యతలు:- 7వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణురాలై ఉండాలి. మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణురాండైన అభ్యర్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

2. వయస్సు:- శిక్షణలో ప్రవేశంపొందే తేదీ నాటికి 17 సంవత్సరాలకు తక్కువ గాకుండా, 27 సంవత్సరాలకు మించకుండా వుండాలి.

3. శిక్షణ కాలం:- రెండు సంవత్సరాలు.

4. శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి నెలకు రు. 50ల చొప్పున స్టయిఫండు (కరువుభత్యం మొదలైనవన్నీ కలుపుకొని) చెల్లింపబడుతుంది

5. బోధన భాష:- ఇంగ్లీషు.

6. హాస్టల్ లో వుండటం తప్పనిసరి. నిలోఫర్ (స్త్రీలు, పిల్లలు) ఆసుపత్రిలో శిక్షణ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది శిక్షణకు చేర్చుకునే సమయంలో ఎన్నిక చేయబడిన ప్రతి అభ్యర్థినీ ఒక నెల భోజన ఖర్చులక్రింద రూ 30 లను ముందుగా చెల్లించాల్సి వుంటుంది. అభ్యర్థినుల సంరక్షకుల హామీ పత్రాలనూ, అభ్యర్థినుల పాస్‌పోర్టు సైజు ఫొటోనుకూడా ఆ సమయంలో దాఖలు చేయాలి.

దరఖాస్తు ఫారములను హైద్రాబాదు రెడ్‌హిల్స్‌లోని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంటు వద్దనుంచి 15 న. పైసల్యంత చిరునామా వ్రాసిన కవరుపంపి తెప్పించుకోవచ్చును. ఇవి యీ కార్యాలయానికి 1960 నవంబర్ 30వ తేదీవరకు చేరాలి.

ఇంటర్వ్యూకు ఎన్నిక చేయబడే అభ్యర్థినులు, హైద్రాబాదు రెడ్‌హిల్స్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో 1960 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గం. లకు సెలక్షన్ కమిటీముందు హాజరు కావాలి.

ఆంధ్రప్రదేశ్‌లో

పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

చింతపల్లి

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భాన చింతపల్లి పంచాయతీ సమితి ఆధ్వర్యాన దాదాపు రు. 4 లక్షల ఖర్చుతో 168 పనులు ప్రారంభింపబడినవి. ఈ ఖర్చులో సుమారు 1 న్నర లక్షలను ప్రజలు విరాళముగా యిస్తున్నారు. ఇవి యునుగాక 15 వేల విలువగల 91 గ్రామాదులలో శ్రమదానముచేశారు. 168 పనులలో 1 లక్ష 19 వేల విలువగల 20 మైళ్ల రోడ్లు, 88 వేల విలువగల 6స్కూలు భవనాలు, 2 ఉపాధ్యాయిమల గృహములు, 7 వేల విలువగల ఒక ప్లయింగుసెంటర్, 2 వేల విలువగల ఒక కమ్యూనిటీ హాల్, 86 త్రాగేనీటి బావులు, 48 పాత బావుల మరమ్మతు చేపట్టిరి. 1 లక్ష 80 వేల విలువగల పల్లిడి ఇత్రిగేషన్ బావులు, 48 వేల విలువగల తకావి బావులు, పశువులు; ఆయిల్ యింజనులు మంజూరు చేయనైనది 15 క్రొత్త పాఠశాలలు తెరువబడినవి. బీద విద్యార్థులకు ఉచితముగా బట్టలు, పుస్తకములు, పలుకలు పంచబడినవి.

48 పంచాయతీల ఆధ్వర్యాన 91 గ్రామాలలో ఉపాధ్యాయులు మరియు సహకార సంఘ సభ్యుల సహాయముచే ప్రభాతఫేరి, శ్రమదానము, అటలపోటీలు, బహిరంగ సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు జయప్రదముగా జరుపబడెను.

మోత్కూరు

రామన్నపేటతాలూకా మోత్కూరు గ్రామములో ది. 1-11-1960 మంగళవారం రోజున పంచాయతీ రాజ్య వార్షికోత్సవము జరుపబడింది. పంచాయతీ బోర్డు ఆఫీసువద్ద జండావందనము చేయబడినది. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ దోర్నాల యాదగిరిగారు అధికార వికేంద్రీకరణ గురించి మరియు పంచాయతీ రాజ్య వార్షికోత్సవ ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు. తదనంతరం గ్రామములో ఒక మంచినీటి బావిని తోడించుటకు, మరియు చెరువు కాల్వపై వంతెన నిర్మాణము చేయుటకు యమ్. ప్రతాపరెడ్డి దేశముఖు గారిచే ప్రారంభోత్సవము చేయబడింది. శ్రమదానములో చెరువు కాల్వపైన కాటి పట్టెలువేసి వాటిపై మట్టిపోసి ప్రజలు నడుచుటకు వీలు కలిగించబడినది. శ్రీ రెడ్డిగారు నాలుగునూర్ల గజాల భూమిని పంచాయతీ బోర్డుకు దానముగా నిచ్చివారు.

జిల్లా షః పూర్

ఈ దినమున ఉదయము 5 గంటలకు స్థానిక పాఠశాల విద్యార్థులచే ఊరేగింపు జరిగినది. ఉదయము 7 గంటలకు స్థానిక పంచాయతీ సరుపంచుగారిచే పతాకారోహణము జరిగినది. శ్రమదానముగా గ్రామ యువజనులు కొంత బాటను బాగుచేసిరి. సాయంకాలము 7 గంటలకు స్థానిక పంచాయతి సరుపంచుగారి ఆధ్వర్యమున బహిరంగసభ జరిగెను.

మొట్లపల్లి

గ్రామ ప్రజలందరు పంచాయతీ సభ్యులు శ్రమదానము చేసిరి. 9 గంటలకు హరిజన వాడలో శ్రీ పంచాయతీ ఇన్‌స్పెక్టరు సుల్తానాబాద్ గారిచే మంచినీటి బావి త్రవ్వకము ప్రారంభోత్సవం చేయబడినది. మధ్యాహ్నము 12 గంటలకు బీద విద్యార్థులకు భోజనము ఒసగబడెను.

సాయంత్రము 4 గంటలకు విద్యార్థులచే ఆటల పోటీలు జరుపబడి గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టుటతో కార్యక్రమము ముగిసెను.

నారాయణరావుపేట

"పంచాయత్‌రాజ్" ప్రథమ వార్షికోత్సవ సందర్భమున పుర ప్రముఖులు, పురప్రజలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల అతి ఉత్సాహంచే ఊరేగింపు జరుపబడెను. "శ్రమదానము"లో తిరుగువ ఉపాధ్యాయులు ధైర్యోత్సాహములచే రోడ్డు(100ఆడుగులు) కొనసాగించినారు. శ్రీ ఇజారొద్దీన్ ప్రధానోపాధ్యాయుడు గారు, మరియు శ్రీ ఎమ్. నారాయణ, శ్రీ వైద్యాలయ్య శ్రీ కె. యెల్లారెడ్డి శ్రీ టి రామానుజము గార్లు ముఖ్యపాత్ర వహించిరి

సాయంత్రము "ఆటలపోటీలు" బహుమతుల పంచటము జరిగినది.

గోపనపల్లి

తేదీ (1-11-60) దినమున పంచాయత్ రాజ్యం గోపన్‌పల్లి గ్రామ పంచాయత్ కార్యాలయము రాజేంద్రనగరు జిల్లాకుమండి తగు విధముగ జరుపబడినది. ఉదయము ప్రభాత్ ఫేరీ చేయబడినది. ఎనిమిది గంటలకు జండావందనము జరిగినది. తొమ్మిది గంటలకు ముదలుకొని పన్నెండు గంటలవరకు శ్రమదానము గ్రామ ప్రజలు కూడి సరకు మంచినీటి బావి పంచాయత్ కార్యాలయ భవన నిర్మాణమునకు శ్రమదానము చేయనైనది మరియు సాయంకాలము బహిరంగ సభ జరిగిన దాదాపు శ్రీ మదన్ మోహన్‌గారు అధ్యక్షత వహించినారు

ఇనుముల్ నర్వ

ఇన్ముల్నర్వ గ్రామము (తాలూకా పాడ్‌నగర్) పంచాయతీ రాజ్ దినోత్సవము చాల దిగ్విజయముగా జరుపనైనది సాంఘిక సేవలో ఉపాధ్యాయులు బాలురు గ్రామ యువకులు మరియు స్త్రీలు పాల్గొనిరి. అటపోటీలందు పాఠశాల బాలురతో సహా గ్రామయువకులుకూడ పాల్గొనిరి.

శ్రీయుత బచ్చిరెడ్డి నరుపంచ్ గారి అధ్యక్షతలో సమావేశము జరిగినది

యెల్లారెడ్డిగూడెము

శ్రీ టి. నారాయణరావుగారు జాతీయపతాకముఎగురవేసిరి గ్రామ పెద్దలు ప్రజలుఖిల్సి గ్రామంలోని బాటలు గుంతలు మరియు పబ్లిక్ మీటింగ్ స్థలము బాగుచేసిరి. పాఠశాల భవన నిర్మాణము ప్రారంభించి దీనికి ప్రజల విరాళము రు. 2500 లు ప్రభుత్వ ధనము రు. 7500 లు ఖర్చు పెట్టుటకు నిర్ణయించిరి.

పొట్యాల

పొట్యాల పంచాయతీ (పాడో బ్లాక్ కమాన్‌పూర్) తా॥ సుల్తానాబాద్ జిల్లా కరీంనగర్ వారు నవంబర్ ఒకటిన పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఉదయం॥ పెద్ద ఎత్తున ప్రభాత ఫేరీతో ప్రారంభించబడినది. ప్రభాత ఫేరీలో దాదాపు 500 మంది పాల్గొన్నారు. ఆ తరువాత పంచాయతీ అధ్యక్షులు (పాడో బ్లాక్ కమాన్‌పూర్ అధ్యక్షులు మరియు జిల్లా పరిషత్ మెంబర్) అయిన శ్రీ జి. నర్సింగరావుగారిచే జండావందనం గావింపబడినది.

చీలాపురం రోడ్

ప్రారంభోత్సవం

కరీంనగరం తాలూకాలోని చీలాపురం గ్రామంలో మూడు మైళ్ళ రోడ్డుకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామారావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఉదయం 8 గంటలకు గ్రామ సర్‌పంచ్ శ్రీ యస్. వీరేశంగారి నాయకత్వాన మూడు వందల మంది ప్రజలు శ్రమదానం చేశారు.

మద్దూరు

విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు పోషకులు గ్రామ ప్రజలు కలిసి పరిశరములలో శ్రమదానము నకై ఊరిలో పూరేగించిరి. గ్రామ వాడలలోని రోడ్లు సమముట్టము చేయబడినవి. తదుపరి మద్దూరునుండి ముస్త్యాలవరకు మొరము రోడ్డు తయ్యారు చేయుటకై పూనుకొనిరి. సుమారు (160) అడుగుల పొడవు రోడ్డు తయారు చేసిరి. విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు మరియు ప్రజా కార్యకర్తలు ఆ ప్రదేశమునందు (2) గంటలు పనిచేసిరి. జిల్లా పరిషత్ ఆర్థిక సహాయముతో అట్టి రోడ్డును (8) మాసములలో పూర్తి చేయ కృత నిశ్చయులై యున్నారు. తదుపరి సాయంకాలము ఆటలపోటీలు జరుపబడినవి. పిల్లలకు మిఠాయి మరియు బహుమానములు పంచబడినవి.

దేవలమ్మ నాగారము

పాఠశాల విద్యార్థులచే ప్రభాత ఫేరీ, ఊరేగింపు జరిపి విద్యార్థులకు పంచాయతీ అధ్యక్షులచే మిఠాయి పంచబడినది. 8 గంటలనుండి 12 గంటలవరకు శ్రీ వరశాంతము గోపాల్ రెడ్డిగారు తమ పట్టాభూమిలో ఒక ఎకరము 5 గుంటల భూమి దానము యిచ్చినందున నూతన పాఠశాల భవన నిర్మాణము కొరకు పునాదులు గ్రామ ప్రజల సహకారముతో తీయబడినవి. దీనికి ప్రారంభోత్సవము పంచాయతీ అధ్యక్షులగారితో జరుపబడినది.

తుమ్మలపల్లి

తుమ్మలపల్లి గ్రామం తాలూకా నిజామాబాదు జిల్లా హైద్రాబాదులో పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవము గ్రామ పంచాయతీ సభ్యులు సహకార సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు కలసి విజయవంతముగా జరిపినారు.

శ్రీ కె. శరణప్ప సర్‌పంచ్‌గారు త్రివర్ణ పతాకము యెగురవేసిరి. పాఠశాల విద్యార్థులకు మిఠాయి పంచనైనది. తదుపరిపాఠశాలభవన నిర్మాణముకోసమై శంకుస్థాపన శ్రీయుత చిన్నరిగారి లింగప్పగారిచే జరుపనైనది పంచాయతీ సభ్యులు మరియు పుర ప్రముఖులు బ్లాకు పి ఏ, గార్లు అందరు కలిసి పాఠశాల భవన నిర్మాణముకోసమై పునాదులు తీయుటకు శ్రమదానము చేసిరి.

త్వరితగతిన అప్పులమంజూరి

సహకార భూమి తనఖా బ్యాంకుల సభ నిర్ణయాలు

హైద్రాబాద్, నవం 8

గరిష్ఠపరిమితిలో వెయ్యిరూపాయలకు మించకుండా అంచనా వేయబడిన ఋణంలో 50 శాతం ఋణంగా ఇవ్వవచ్చునని ఆంధ్ర సహకార భూమి తనఖాబ్యాంకుల రెండురోజుల సమావేశంలో నిర్ణయింపబడినది.

రెండుపంటలు పండే భూములయినచో ఒక పంటపండే భూముల విలువకు 25శాతం చేర్చవలెనని ఈ సభ తీర్మానించినది

బావుల త్రవ్వకానికి అప్పుల యివ్వడంలో ఖుష్కీభూముల అంచనా వేయబడిన విలువకు 50 నుండి 75 శాతం పెంచవచ్చునని గూడా సభ నిర్ణయించినది. ఋణాలయివ్వడానికయి తీసుకొనే కాలాన్ని తగ్గించి దరఖాస్తులు త్వరగా మంజూరు చేయబడేలా చేయాలని, ఇందుకుగాను రైతులకు తోడ్పడే మిత్తం అదనపు సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరడమయినది.

అస్పృశ్యతను నివారించే పథకం

హరిజన, గిరిజన శాసన సభ్యుల మహాసభ రూపొందిస్తుందట

సేలం, నవం 8

కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి నేడిక్కడ కృష్ణగిరి తాలూకా అణచబడిన తరగతుల రెండవ సమావేశాన్ని ప్రారంభిస్తూ త్వరలో హైద్రాబాద్‌లో జరుగనున్న హరిజన, గిరిజన శాసన సభ్యుల మహాసభ అస్పృశ్యతా నివారణకు పథకాల్ని రూపొందిస్తుందన్నారు.

ప్రధాని నెహ్రూ, పంత్, జగజ్జీవనరాం ప్రభృతులు ఆ మహాసభలో పాల్గొంటారన్నారు.

హరిజన సమస్య జాతీయ సమస్య అనీ, దాన్ని హరిజనుల "సుముఖత్వం, సహకారం"తోనే పరిష్కరించగలమని శ్రీ మూర్తి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నాయకత్వంలో మద్రాసు రాష్ట్రం అంటరాని తనాన్ని నిర్మూలించడానికి "మంచిపని" చేస్తున్నదని ఆయనన్నారు.

హరిజనులపట్ల ప్రేమాభిమానాల్ని చూపుతూ బలమైన జాతిని నిర్మించాలని అగ్రకులాలవారికి శ్రీ మూర్తి విజ్ఞప్తి చేశారు. ఇతర కులాలవారితో సమత్వాన్ని సాధించాలనే కృషిలో మరికొన్ని త్యాగాలకు సిద్ధంగా ఉండాలని హరిజనుల్ని కోరారు.

శ్రీ సి. ఆర్. నరసింహన్ (ఎం.పి), యీ సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్తు పంచాయతీలు

సభ్యుల పర్యటనలకై స్కీము

హైద్రాబాద్, నవం 8

జిల్లా పరిషత్తులు పంచాయతీల సభ్యులు మరియు అధికారులకై పర్యటనలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని సూచనల చేసింది.

ఇట్టిపర్యటనలకై భారతప్రభుత్వం రెండవ పంచవర్ష ప్రణాళికలో రు 66.8 లక్షల కేటాయించినది.

ఈ పర్యటనలలో పాల్గొనేవారు 33శాతం ఖర్చును తాము భరించాల్సి ఉంటుంది. మిగతా మొత్తాన్ని ప్రభుత్వము భరిస్తుంది.

నవభారత చిహ్నం-ఖిలాయ్

ఖిలాయ్, నవంబరు 8

ఈమధ్య ఖిలాయ్ ఉక్కుయంత్రాగారాన్ని సందర్శించిన భారత ప్రధాని నెహ్రూ విజిటర్స్ బుక్‌లో యిలా వ్రాశారు. "మూడు సంవత్సరాల తర్వాత నేను ఖిలాయ్‌కి రెండవసారి వచ్చాను. ఈ కాలంలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు యీ యంత్రాగారం గంభీరంగా, నవ భారత చిహ్నంగా కనబడుతున్నది. భారత ప్రజలకు యీ యంత్రాగారం సౌభాగ్యాన్ని చేకూర్చుగాక".

ఖైరతాబాదులోని డాక్టర్ రాజరంగంగారి గృహంలో ఈ నెల 7 వ తేదీన శ్రీ దిగుమర్తి నరసింహారావు విశాలాంధ్ర విలేకరికి వివాహం జరిగింది వధువు కీ॥ శే॥ బల్లి పర్తి ప్రభాకరావుగారి పుత్రిక రాజ్యలక్ష్మి. నవ వధూవరులకు రాజధాని నగరములోని వివిధ పత్రికల ప్రతినిధులు, మిత్రులు తమ శుభాకాంక్షల అందచేశారు. రాత్రి 7.30 గంటలకు ఈ వివాహోత్సవ సందర్భంగా విందు ఏర్పాటు చేయబడింది.

గ్రామోద్యోగుల సమావేశము

జనగామ, నవం 8

ఫిర్కా చేరియాల తాలూకా జనగాం జిల్లా వరంగల్ గ్రామమున ఫిర్కా సంబంధముగల గ్రామాధికారులు మచ్చూరి, నీరుడీల సర్వసభ్య సమావేశము జరిగెను సమావేశమునకు ముందు వాద్యాలతో తెలంగాణ గ్రామాధికారుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి లక్ష్మీ నరసింహారావుగారిని ఊరేగించిరి. తర్వాత సమావేశమునకు శ్రీ గూడ పెదగోపాల్ రెడ్డిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ నలిగొండ రామయ్యగారు, గూడ వెంకటనర్సింహారెడ్డిగారు, శ్రీ జి. టి. యాదగిరిరావుగారు సంఘము ఆవశ్యకత, మరియు సంఘమువలన లాభములు తెలిపిరి. తదుపరి శ్రీ లక్ష్మీ నరసింహారావుగారు గ్రామాధికారుల, మచ్చూరి, నీరుడీల విధులు, బాధ్యతలు గురించి మాట్లాడుతూ పైవారు రాజకీయాలలో జోక్యం కలిగించుకోరాదనిన్ని, ప్రజలకు ప్రభుత్వమునకుమధ్య రంగంలోఉండి గ్రామరక్షణ చేయవలెనని కాలగమనంతో పాటు మరియు ప్రభుత్వ మార్పులకనుగుణముగా పద్ధతులుకూడ మారవలెనని, లేనియెడల సంఘములో వ్యక్తికి స్థానముండదని గ్రామాధికారులు గ్రామీణుల కష్టసుఖములను గూర్చి మరియు గ్రామాధికారుల సాధకబాధకములను గూర్చి ఎప్పటికప్పుడు ప్రభుత్వదృష్టికి తేవలయునని, ప్రతివ్యక్తి ఈనాడు దేశసేవకయి కంకణధారులు కావలెనని అట్లుచేసిన పక్షంలో మనరాజ్యం రామరాజ్యం కాగలదని సభికులను కోరిరి. సమావేశాంతమున శ్రీ జి టి. యాదగిరిరావు సభికులకు కృతజ్ఞతలు తెలిపిరి. అనంతరము ఎన్నికలు జరిగెను.



మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 8

(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	న.
నానకరాంబు	54	80	62	50
గర్కలు	43	75	47	30
పాలకుర్కులు	57	60	61	10
24 నంబర్లు	65	20	67	90
అంగారుతీగెలు	58	90	66	10
గుళ్ళలు	61	60	68	80
గొబెలియ్యం	42	80	43	75
కునుమలియ్యం	58	90	60	75
దొడ్డు బియ్యం	50	10	51	90
నెంబర్లు గో॥	52	60	60	70
సాంబర్లు				
కొత్తసాంబర్లు	64	80	74	10
మూకలు	84	10	46	15
వరంగల్ సాం॥				
బన్సిగోధుమలు	60	75	65	19
కుసుమలు	64	30	66	00
కందులు పెద్దవి కొ॥	45	55	48	25
కందులు చిన్నవి కొ॥	39	80	41	97
నువులు	42	87	46	44
సెనగలు	46	25	46	50
తెల్లం	33	00	43	00
పెసర్లు కొ॥	42	82	45	55
తెల్లజొన్నలు	44	65	47	33
పచ్చజొన్నలు	36	25	37	12
మిరపకాయలు	120	00	212	00
పసుపు	103	00	108	00
ఎల్లిగడ్డ కొ॥	18	00	26	75
చింతపండు కొ॥	50	00	102	00
నల్ల పులువలు	37	50	39	00
తెల్లనువ్వులు	95	00	111	00
నల్లపులువలు	87	50	89	00
పెద్ద కందిపప్పు	66	98	69	66
చిన్న కందిపప్పు	58	00	60	75
సెనగపప్పు	55	3	56	26
పెసరపప్పు	58	00	60	75
మినుపపప్పు	63	41	65	19
ఆముదాలు	67	00		
లం॥ పిండి	41	97	42	87
ఉలాతిశాయ చి॥	70	00	72	00
యెర్రనువ్వులు	1 0	00	1 2	00
పల్కునూనె	195	50		
యెర్ర బొబ్బర్లు				
అల్లా॥	50	00	55	00
యెల్లి॥	85	00	55	00
(10 లో గ్రాములు)				
పత్తిగింజలు చిన్నవి కొ॥	31	26	33	00
శర్బతి గోధుమలు	65	19	69	66
యెర్రగోధుమలు	62	5	6[illegible]	00
లంకపప్పు	3[illegible]	40	39	80
ధనియాలు	111	00	11[illegible]	00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జి ప్లా

బాలామృతం మరియు గ్రైప్ వాటర్.

గొప్పవేలం అమ్మకము

ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్, బ్రిగేడియర్, హెడ్‌క్వార్టర్స్ సదరన్ కమాండ్ పూనా-1. సూచనల ప్రకారము 18-11-1960 ఉదయం 10 గం॥ సికింద్రాబాద్ (దక్కన్) వెహికల్ సబ్ డిపో, పాల్‌వేక్ సబ్ డిపోవద్ద: టెంటులు, క్లాత్సెట్లు, దోమతెరలు, ఉలెన్‌రగ్స్, బ్యాటరీలు, టారీలు, ఫైర్ ఎక్స్టింగిషర్స్, ఎమ్ టి కంపోనెంట్స్, అల్యూమినియం స్క్రాప్, లెదర్ స్క్రాప్, ఫెర్రస్, నాన్ ఫెర్రస్ స్క్రాప్ మొదలగు వస్తువులు వేలంలో అమ్మబడును.

వివరములు మరియు కాటలాగులకు సంప్రదించండి:

మెసర్స్: శంకర్ రామ్‌చంద్ & బ్రదర్స్.
గవర్నమెంట్ ఆక్షనీర్స్
129, మహాత్మాగాంధి రోడ్, పూనా-1.
ఫోన్: నెం. 2508: గ్రామ్: ఫర్నిషర్స్.

దివాన్‌దేవిడీ వద్ద
13-11-60 ఆదివారం
ఉ॥ 10-0 గం.
వేలం అమ్మకము

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు తలుపులు, కిటికీలు, ఇనుపకమ్మలు గర్డర్లు, జిఐ షీట్లు మరియు నిర్మాణపు సామగ్రి ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరిలు, సైకిళ్ళు, వందలాది ఇంగ్లీషు, ఉర్దూ లా పుస్తకములు. బి. ఎస్. ఎ మోటార్ సైకిల్ 3.5. H. P. 1951 మోడల్ మంచికండిషనులోగలది. మరియు ఉపయోగాత్మకమైన వస్తువులు.

12-11-1960 శనివారం తనిఖీ
జె. మూసా అండ్ సన్స్.
ఆక్షనీర్స్, ఫోన్: నెం. 5111.

8 వ సంయుక్త వారము
శ్రీ విశ్వభారతి ఫిల్మ్స్
బర్సాత్ కి రాత్
అశోక్
హైద్రాబాద్
మనోహర్
సికింద్రాబాద్
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—విజయ విడుదల
(Trupix)

14 వ దిగ్విజయ సంయుక్త వారము!
అశ్వరాజ్ వారి * దీపావళి * (నరకాసురుని కథ)
జగత్ హైద్రాబాద్ సెలెక్టు బొల్లారం జి. ఆర్. టాకీస్ హన్మకొండ
తీరందాజ్ కరీంనగర్- భారత్ మహబూబ్‌నగర్.
ఆటలు: 6-00 మరియు 9-30.
తర్వాత చిత్రం: ప్రభాత్: నిజామాబాద్ కృష్ణా: సూర్యాపేట
(Nima) పూర్ణా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
నటరాజ ప్రొడక్షన్స్
కాలా ఆద్మి
అశోక్‌కుమార్, శ్యామ, రాజ్‌మెహరా, మినోముంతాజ్, జానీవాకర్.
జమ్‌ఖుద్ మహల్ లిబర్టీ
హైద్రాబాదు హైద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 2 ఆటలు: 6-30, 9-30.
(Trupix) —శ్రీ సిటీ కార్పొరేషన్ విడుదల.

ప్రేక్షకుల కోరికపై 2 వ వారమునకు పొడిగించనైనది
నేటి నుండి 10 వ తేదీ గురువారము వరకు
ప్రతిరోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
లలితా ఫిల్మ్స్
చరణదాసి
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
తా: నాగేశ్వర్రావు, అంజలి, రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, రమణారెడ్డి.
కమల్- చాదర్‌ఘాట్, ఫోన్: 5336.

12 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి
భట్టి విక్రమార్క
(తెలుగు)
దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి- వరంగల్
(Nima) అమర్ పిక్చర్స్ విడుదల.

11-11-60
సా॥ 3-30 నుండి
వి డు దల
ఓపుల్ పిక్చర్స్ సమర్పించు
ఏర్ మెయిల్

తా: రంజన్, మాలిని, రాజన్ కపూర్
జ్యోతి (మద్రాస్ సిస్టర్స్)
శశికల అండ్ మాలా.

యాకుత్ మహల్
హైదరాబాదు
తాజ్ మహల్
హైదరాబాదు
మరియు మోహన్ - నిజామాబాద్.
—జనరల్ ఫిలిమ్ ఫైనాన్సీస్ విడుదల.
(Trupix)

6 వ సంయుక్త వారము
అశోక్ పిక్చర్స్ కల్పన.
అశోక్ కుమార్, పద్మిని, రాగిణి.
రాయల్
హైదరాబాద్.
నేడు 3 ఆటలు: 8-00, 6-15, 9-30
కృష్ణా అలంకార్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జగన్ పిక్చర్స్ విడుదల.
Trupix.

నేటిరాత్రి నేటిరాత్రి
పొన్నలూరి బ్రదర్సువారి
కాడెద్దులు
ఎకరంనేల
సాగర్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
తుస్టుఇండియా విడుదల.
(Trupix)

11-11-1960 శుక్రవారం సా॥ 2-30 నుండి
గొప్ప విడుదల
భక్తుని యొక్క మహత్తర పౌరాణిక గాథ
జి. వి. ఎస్. ప్రొడక్షన్స్
భక్త రఘునాథ్
(పూరి జగన్నాథ్ మాహాత్మ్యం) (తెలుగు)

తా: జమున, సూర్యకాంతం, కాంతారావు, [illegible]
మరియు ఎస్. టి. రామారావు
దర్శకత్వం: [illegible]
కమల్ చిత్రా లక్ష్మి
హైదరాబాద్ [illegible]
(Trupix) —మహా [illegible] విడుదల.

నగర వార్తలు

రెడ్డిరాజులు- సాహిత్య పోషణ

రెడ్డియువజన సంఘ యాజమాన్యమున ఆదివారము సాయంకాలము 5.30 గంటలకు రెడ్డిహాస్టలులో "రెడ్డి రాజులు- సాహిత్య పోషణ" గూర్చి ఉపన్యాసములు జరిగినవి. యువజన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మారెడ్డిగారు, తెలుగుజాతి, భాషాభిమానమునకు తెలుగుకవుల ఆదరణ చేసి వారిని పోషించి ఆస్థానకవులుగానియమించి తెలుగుగ్రంథంలో గ్రంథ రచనములో ప్రోత్సాహకులయిన వారిలో రెడ్డిరాజులే మొదటివారని స్వాగతోపన్యాసము ఇచ్చిరి.

తర్వాత శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఆధ్యక్షోపన్యాసమిస్తూ రెడ్డినాయకులు అప్పుడు, నేడుకూడ విశాలహృదయులని అందుచేతనే రెడ్డి హాస్టలులో కులమతభేదము లేకుండా ప్రవేశములు కలవని పూర్వముకూడ శ్రీనాథుడు ఎర్రనవంటి గొప్పకవులంచనలను ప్రోత్సహించిన కొండవీటి అద్దంకి, రాజమహేంద్రవరము రెడ్లు చిరస్మరణీయులని తెల్పుచూ ప్రస్తుతము రెడ్ల చరిత్రగూర్చి తెలుగులో ఒక పుస్తకము అచ్చు వేయించిన కాగుండునని సూచించిరి.

శ్రీ డా॥ దివాకర్ల వెంకటావధానిగారు ఉపన్యసిస్తూ సంస్కృత కవులే ఆదరణ లభిస్తున్న రోజులలో తెలుగు భాషలో రచనకు ప్రోత్సాహాన్నిచ్చి శ్రీనాథ, శశాంక కొమ్మన, వెన్నెలవంటి సూరన్న లాంటి ఉత్తమ కవులను పోషించి నృసింహ పురాణము నైషధము, శాశ్వతఖండము, భీమ ఖండములాంటి రచనలకు కారకులయిన వారు రెడ్డిరాజులేనని ఉద్ఘాటించివారు.

తర్వాత ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నరసింహారెడ్డిగారు కృతజ్ఞత లర్పించివారు.

మార్వాడి హిందీ విద్యాలయ హైస్కూలు

సికింద్రాబాదులోని మార్వాడి హిందీ విద్యాలయ హైస్కూలు హెడ్ మాస్టర్ ఎ. వి. రామచంద్రరావు వయస్సు 66 సంవత్సరాలు గత శనివారం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు.

వీరు ఈ స్కూలులో గత పద్దెనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.

నిర్మల్ పరిశ్రమ పనివారల ఇబ్బందులు

ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి ఎం. ఎ. రషీద్ నిర్మల్ ఇండస్ట్రీస్ వర్కర్ల యూనియన్ కార్యదర్శి జాఫర్ అలి రాష్ట్రప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల కార్యదర్శినికలిసి ఈ పరిశ్రమపనివారలఇబ్బందులవివరించే ఒకమెమోరాండాన్ని అందచేశారు.

గోవధ నిషేధ బిల్లు

గోరక్షాసమితి కన్వీనర్ లక్ష్మీనారాయణ శర్మ సనాతనధర్మ సభ అధ్యక్షులుబ్రిజ్ గోపాల్ దాస్ ముందా గోవధనిషేధబిల్లు సెలక్టుకమిటీ అధ్యక్షులు రాష్ట్ర వ్యవసాయమంత్రి అగు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిని కలసి గత వాల్లుసంవత్సరాల నుండి ఈ బిల్లు అసెంబ్లీముందు ఉన్నదని కమిటీ రిపోర్టును అసెంబ్లీ ఈ సమావేశానికయినా అందచేసి ఈ బిలు ఆమోదింప జేయేలా చూడాలని కోరారు.



హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

గురువారం, నవంబర్ 10

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవారి, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్క్ట్యూన్స్, 8-35 హిందూస్థానీ సంగీతశిక్ష పరిచయము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ). 1-30 రేడియో కళాశాల (విజయవాడ మండిరిలే), 1-50 తె-వా, 2-00 బడే గులామ్ అలీఖాన్, ఠుమ్రీ, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 మరాఠీ వార్తలకు, 7-00 తె-వా, 7-15 రేగం అక్తర్, 7-30 నేనూ-వాతావరణ ప్రసంగము, 7-40 విరామసంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 శాస్త్రీయసంగీత్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయసంగీత నాటక కార్యక్రమం తిరుకుట్రాల కురవంజి (ఢిల్లీనుండిరిలే), 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 1-00 ఎస్. భానుమతి, 1-30 హైద్రాబాద్ ఎవరె, 2-10 వాద్య సంగీతం. 2-20 ఎస్. భానుమతి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3 45 హైదరాబాద్ ఎవరె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వరె, 9-00 అం-వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 కన్నన్ వెణువు, 7-45 సంగీత శిక్షణ. 8-00 అం.వా, 8-15 హిం-వా, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే). 1-00 కన్నన్: వేణువు. 1-30 రేడియో కళాశాల మాప్రయాణం రూపకము పాల్గొనువారు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. వాతావ. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-30 విష్ణుల్లాఖాన్ శహనాయ్, 8 45 మాధ్యమికపాఠశాలకు. 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-35 హైద్రాబాద్ ఎ వరె, 7-45 రాగర తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 రేడియోవార్తావాహిని (ఢిల్లీనుండి రిలే). 8-40లలితసంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ సంగీత నాటక కార్యక్రమము తిరుకుట్రాల కురవంజి (హైద్రాబాద్ నుండి రిలే). 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

నిర్మల్ బజారు, ఫోన్ నెం. 4590

హైద్రాబాద్, నవం 8

బంగారం	185 00
ఆర్నమెంట్స్	185 25
నవాన్	59 25
వెండి 100 తూ॥	225.25
షిల్లర	2.2

(మొదటిపేజీ తరువాయి)

42.498 (పురుషులు 21,098 మంది స్త్రీలు-21-400), పూంచ్ జిల్లా 49,776 (పురుషులసంఖ్య 28,050, స్త్రీలసంఖ్య 20,726).

కేరళలో యితరప్రాంతాలలో ఆదివారాన్ని కేరళ, ఫిబ్రవరి 1 వతేదీన ప్రాంతాలు ఫిబ్రవరి 8వ తేదీ జరుపుతుంది. మార్చి [illegible] మరియు [illegible] లక్షలు [illegible] జరుగుతుంది.

శాంతి, సహజీవనాల ఆవశ్యకత

యుద్ధంవలన ప్రపంచం పూర్తిగా నాశనమై పోతుందని ప్రధానిక్రుశ్చేవ్ వివరణ

మాస్కో, నవం 8

సోవియట్ ప్రధానిక్రుశ్చేవ్ నిన్నరాత్రి 1917 బోల్షివిక్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా క్రెమ్లిన్‌లో ఏర్పాటు చేయబడిన విందులో ప్రసంగిస్తూ సహజీవనం, శాంతి ఆవశ్యకతను పేర్కొని యుద్ధంవలన అనుకోనివిధంగా ప్రపంచం నాశనమయి పోతుందన్నారు.

విందు అనంతరం సోవియట్ ప్రధాని అమెరికా రాయబారి థాంపసన్ పక్కను జర్మనీ రాయబారి బ్రాల్‌లను కలసి ప్రజలందరి శుభ్యామైత్రి, శాంతియుత సహజీవనాన్ని వాంఛించారు.

వైస్రాయ్ అధ్యక్షుడు లియుచావోచీ కూడ హాజరయిన విదేశీయులలో ఉన్నారు.

క్రుశ్చేవ్ కొంతసేపు నృత్యంచేసి చెకోస్లేవియా అధ్యక్షుడు ఆంటోనిన్ నోవోట్నీ, హంగరీ కమ్యూనిస్టు నాయకుడు కాదర్ ప్రభృతులతో చర్చలకు వెళ్ళారు. అంతలో అక్కడికి మాజీ అధ్యక్షుడు వొరోషిలోవ్ (76) రాగా దీర్ఘ హర్షధ్వానాలు చెలరేగినవి.

క్రుశ్చేవ్ ప్రభృతులు ప్రపంచంలోని 12 కమ్యూనిస్టుదేశాల నాయకులు, 80 యితర దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులతో జరప తలపెట్టిన కమ్యూనిస్టు "శిఖరాగ్ర" సమావేశం గురించి చర్చలు జరిపారని తెలుస్తున్నది. ఈ విప్లవ వార్షికోత్సవానికి గాని, శిఖరాగ్ర సమావేశానికి గాని యుగోస్లావేయాను ఆహ్వానించలేదు.

—

పిల్లల ఉత్తమచిత్ర రచనకు బహుమతి

శంకర్స్ వీక్లీ నిర్వహించిన అంతర్జాతీయ పోటీలో

బొంబాయి, నవం 8

శంకర్ వీక్లీ పత్రిక ప్రతిసంవత్సరం జరిపే అంతర్జాతీయ పిల్లల పోటీలో యీ సంవత్సరం ఉత్తమ చిత్రరచనకు రాష్ట్రపతి బంగారు పతకం బొంబాయి పాఠశాల విద్యార్థి అమీచంద్ ఎనేళ్ళ (13) కి లభించినది.

9 ఆడుగుల పొడవు, ఒకటిన్నర అడుగుల వెడల్పుగల యీ చిత్రం గత సెప్టెంబరులో ఢిల్లీలోనున్న సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ పాలం విమాన్రాశ్రయంనుండి రాష్ట్రపతి భవనానికి ఊరేగింపులో వెళ్ళడాన్ని చిత్రిస్తున్నది.

68 దేశాలకు చెందిన పిల్లలు సమర్పించిన 61 వేల చిత్రాలలో ఇది ఉత్తమంగా నిర్ణయించబడింది. ఈ చిత్రాన్ని పూర్తిచేయడానికి ఎనేళ్ళు రెండున్నర మాసాలు పట్టింది.

నిన్న ఢిల్లీలో జరిగిన సమావేశములో ప్రధాని నెహ్రూ యీ బహుమతిని అందచేశారు.

—

తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డు

అధ్యక్షుడుగా శ్రీ పైడి నరసింహ అప్పారావు ఎన్నిక

హైద్రాబాద్, నవంబర్ 8

తిరుపతి తిరుమలై దేవస్థానం ట్రస్టీ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ పైడి నరసింహ అప్పారావు, ఎం. ఎల్. సి. నిన్న ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ ఎన్నికను కాలాతీత భవనంలో జరిగిన ట్రస్టీ బోర్డు సమావేశంలో నిర్వహించారు.

విశాఖ శాసనసభ్యుడు శ్రీ వి. జి. ఎం. పి. నరసింగరావు, శ్రీ నరసింహ అప్పారావు పేరును ప్రతిపాదించగా శ్రీ పి. మాధవరెడ్డి (ఆదిలాబాద్) బలపరిచారు.

తిరుపతి దేవస్థానం ట్రస్టీ బోర్డు యిటీవలనే ప్రభుత్వంచే పునర్నిర్మించబడింది. శ్రీ నరసింహ అప్పారావు పాతబోర్డులోకూడ సభ్యులు. అయిన శ్రీ కాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికైనవారు.

—

గుంటూరు మాంస వ్యాపారుల సమ్మె విరమణ

హైద్రాబాదు, నవం 8

గుంటూరు పట్టణంలోని మాంస వ్యాపారస్తులు ఆదివారంనుండి సాంప్రదాయ పద్ధతిలో వ్యాపారాన్ని ప్రారంభించుచున్నారు. గుంటూరులో మాంస వ్యాపారుల సంఖ్య 250వరకు గలదు.

బ్యాంకింగ్‌ను జాతీయం చేయాలి

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగులఅభ్యర్థన

హైద్రాబాద్, నవంబర్ 8

"దేశమునందలి వివిధ సంపదలను ఉపయోగించి పంచవర్షప్రణాళికలను విజయవంతం చేయాలంటే బ్యాంకింగ్ జాతీయం చేయుట చాలాముఖ్యం కనుక దేశమునందు బ్యాంకింగ్‌ను త్వరలో జాతీయంచేయాలి" అని ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల సంఘ వార్షిక సమావేశములో తీర్మానించబడింది. బ్యాంక్ ఉద్యోగుల వాల్గురోజుల సమావేశాలు నేడు ముగించబడినవి.

"ప్రైవేట్ బ్యాంకులు దేశప్రజాశ్రేయ ప్రగతికి రోహదంచేయలేకున్నాయి. ప్రణాళికలప్రకారం పరిశ్రమల నభివృద్ధిచేయుటకు బ్యాంకులు అప్పు నిచ్చు రీతులను రిజర్వుబ్యాంక్ గూడ అరికట్టలేకపోయింది." అనిగూడ పైతీర్మానములో గలదు.

చిన్నబ్యాంకులను పెద్దబ్యాంకులలో విలీనంచేయాలని యింకోతీర్మానములో సూచించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లోని సహకార బ్యాంకులందలి ఉద్యోగులవేతనాలను పరిశీలించి వాటినిపెంచి సరియైన ఉద్యోగవర్గీకరణలు కల్పించుటకు ఒక త్రిపాక్షిక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని, రాష్ట్ర పునర్నిర్మాణ పద్ధతిలో బ్యాంకులుగూడ తమ అధికారకేంద్రాలను పునర్నిర్మించాలని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దానిశాఖలు జాతీయట్రిబ్యునల్ బోనస్ రెఫరెన్స్‌లో చేర్చబడాలని గూడ యీసమావేశంలోతీరనైనది.

ఈమధ్య జరిగిన కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న పెక్కు ఉద్యోగులపై కేసులను ఉపసంహరించుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంను ప్రశంసిస్తూ, యితర ఉద్యోగులపై ముందిగూడ కేసులను ఉపసంహరించుకోవాలని, సమ్మె సందర్భంగా ఉద్యోగాలను కోల్పోయిన సికింద్రాబాద్ డివిజన్ ఉద్యోగులందరిని రైల్వే అధికారులు మళ్ళీ ఉద్యోగంలోకి తీసుకోవాలనీ, దేశాభివృద్ధికి పరిశ్రమాభివృద్ధి మిక్కిలి అవసరం కనుక బ్యాంకులు తమ వ్యాపార విధానాన్ని మార్పు చేయాలని తీర్మానాలు చేయబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకింగు తగు అభివృద్ధి పొందలేదు. రాష్ట్రంలో మొత్తం 280బ్యాంకుశాఖలుమాత్రమే యున్నవి. రాష్ట్ర జనాభా దేశ జనాభాలో 11.6 0/0 కాని బ్యాంక్ డిపాజిట్ 2.6 0/0 మాత్రమే యుంది. రాష్ట్ర పూర్తి ఆదాయం రు.1,074 కోట్లు ఉంటే బ్యాంకింగ్, యిన్సూరెన్సువల్ల సంవత్సరమునకు రు. 4.62 కోట్లు మాత్రమే అయినందుకు సమావేశం విచారం వెలిబుచ్చింది.

రాష్ట్రంలో కరువుకు గురియైన వారిపై సామభూతి తెలుపుచూ ప్రభుత్వం రైతు ధాన్యపు దుకాణములను యెక్కువగా తెరిచి వారికి సహాయపడాలనీ బ్యాంకులు ఉదారంగా యీ విషయంలో సహాయపడాలనీ యీ సమావేశం కోరింది.

నూతన సంవత్సరానికి డా॥ రాజబహద్దర్ గౌడ్ (ఎం.పి.) తిరిగి సంఘాధ్యక్షులుగ ఎన్నికైనారు;

—

హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లవ్యాపారముతో

హైద్రాబాద్, నవం 8

ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ (ఇ. ఎం. ఇ) సంస్థ సికింద్రాబాద్‌లో సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడగు ఎమ్. డి హుసేనిఅమవాతనిని నగరపోలీసులు నిర్బంధంలోకి తీసుకొనుటవల్ల; పోర్జరీ చేసిన మైసూర్ మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్లతో వివిధ రాష్ట్రాలలో వ్యాపారంసాగిస్తున్న ముఠా యొకటి ఉన్నట్లు తెలిసినది.

బెంగుళూర్ పోలీసువల్ల యివ్వబడిన సమాచారమును బట్టి పై నిర్బంధము జరిగింది. ఈ విషయ పరిశోధనలో నగరపోలీసుకు సహాయపడిన మైసూర్ పోలీసుశాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్ సి. కె. అప్పన్న నిన్న బెంగుళూరుకు బయల్దేరి వెళ్ళారు. నగర పోలీసుకు చెందిన ఒకఅధికారికూడ పైవిషయంలో యింకా విచారణ చేయు నిమిత్తము బెంగుళూర్ వెళ్ళారు.

బెంగుళూర్ విద్యాశాఖనుండి కొన్ని వందల హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లను కొంగిలించి వ్యాపారం సాగించు ఒక ముఠాతో హుసేనికి సంబంధమున్నట్లు అనుమానం కలిగింది. ఈ ముఠావారు [illegible] సర్టిఫికెట్లలో కావలసిన విషయాలు రాసి ఒక్కొక్కటి రు. 800 లకు అమ్మేవారట.

ఈ విషయం యింకా విషయ సేకరణ జరగాల్సి యుంది. అంతవరకు హుసేన్ పోలీసు నిర్బంధంలో యుండాలని సికింద్రాబాద్ నగర వ్యాయమూర్తి నిర్ణయించారు.

ఇంటనగరములో వింతగా కొనుకొను చున్నారు!
* ఛలియా *
తా॥ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్,
శివ వారము
దిల్ షాద్
సుల్తాన్ బజార్
పరిహాస్
మహేశ్ టాకీస్
మిసర్వా
సికింద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30
జరుగు చిత్రాలు రిలీజ్.

హైద్రాబాదు హిందీప్రచారసభ

భూషణ ఫలితాలు

సెప్టెంబరులో జరిగిన హిందీ భూషణ పరీక్షలో యీదిగువ వారు నెగ్గారు

మెరిట్ ప్రకారం; 147 (ఎం. పి. పాట్నీ, హైద్రాబాద్).

546 (సత్యనారాయణ సంపలాల్ ఖమ్మం).

688 (వి పాండు రంగం రాజమౌళి, బచ్చన్నపేట).

ప్రథమ: 147.

ద్వితీయ: 130 67 211 390 91 753 88 837 40

తృతీయ: 121 22 24 29 33 36 41 44 58 63 66 68 70 71 72 78 81 89 (92) 93 94 97 209 10 12 13 14 20 22 26 27 30 31 394 749 (50) 54 55 58 61 63 71 75 (89) 97 98 (800) 801 7 15 (19) (21) (22) 23 24 29 38 46 47 48.

మునుపు ప్రచురించబడని విశారద అభ్యర్థుల కొన్ని ఫలితాలు దిగువ ఇస్తున్నాం:

ద్వితీయ: 341 43 44 45 46 50 51 52 56 67 87 98 424 34 35 37.

తృతీయ: 335 39 42 47 53 54 55 58 59 61 62 66 80 84 85 86 93 94 95 96 404 8 12 16 17 19 21 23 28 29 30 32 38.

ఇంజనీరింగ్ డిప్లొమా

రాష్ట్ర సాంకేతిక విద్యాబోర్డు వారి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు (తెలంగాణ ప్రాంతం) ఫలితాలు ఇవి:

తృతీయశ్రేణి: 8 11 12 13 15 16 19 20 21 22 25.

దిగువవారు జనరల్ సైన్స్ థియరీలో తప్పారు, తరువాతి పరీక్షలో అనబ్జెక్టు హోదరు కాచ్చు: 3 5 7 26.

—

నల్గొండ పార్లమెంటు సీటుకు పోటీ విరమణ

శ్రీ మాతంగి పెద్దయ్య ప్రకటన

నల్లగొండ, నవంబర్ 8

నల్లగొండ పార్లమెంటు రిజర్వు స్థానంనుండి పోటీచేస్తున్న శ్రీమాతంగి పెద్దయ్య తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటూ ఓటర్లందరూ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాశీరాంకే ఓటు వేయాలని విజ్ఞప్తిచేస్తూ నేడొక ప్రకటన చేశారు.

శ్రీ మాతంగి పెద్దయ్య తన ప్రకటనలో ఇలా తెలిపారు:

"నేను నల్లగొండ పార్లమెంటు ఉపఎన్నికకు పోటీచేయుటకుడమ్మీగా అభ్యర్థి పత్రాన్ని కాంగ్రెస్ వజాన దాఖలు చేసితిని. ఉపసంహారణగడువు దాటిపోయిన తర్వాత కాంగ్రెస్ డమ్మీగా అభ్యర్థి పత్రాన్ని దాఖలు చేసిన నేను స్వతంత్ర అభ్యర్థిగా పరిగణింపబడితిని. వాకు కాంగ్రెస్ సంస్థపై నెనాళ్ళు వాయకత్వముపైన గల అంచలవిశ్వాసమువలన మాతృసంస్థతో పోటీచేయుట సమంజసమని నా అభిప్రాయానికి లోబడి కాంగ్రెస్ పెద్దల సలహాలను పాటిస్తూ ఉపసంహరణ గడువుదాటి పోయినప్పటికి, కాంగ్రెస్ శ్రేయస్సుకైనా ఈ పత్రికా ప్రకటనను అభ్యర్థి పత్ర ఉపసంహరణగా గుర్తించవలసిందిగా నల్లగొండ పార్లమెంటునియోజకవర్గము ఓటర్లకు విజ్ఞప్తి చేయుచున్నాను. దేశభవిష్యన్నిర్మాణం, సామ్యవాద సమాజ స్థాపనమే ధ్యేయంగాగల కాంగ్రెస్ విజయానికి ప్రజలందరూ కోడ్డడి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కాశీరాం గారిని గెలిపించగలరని విశ్వసిస్తూ నేను కాంగ్రెస్ వారిగా కాంగ్రెస్ నే హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను."

ఒంగోలు - శ్రీశైలం సరాసరి బస్సు మార్గం

దేవస్థానం ఆధ్వర్యమున 1వ తేదీ నుంచి ప్రారంభం

(మా. వి)

ఒంగోలు, నవం 8

నవంబరు నెల 1 వ తేదీనుండి శ్రీశైలం దేవస్థానం వారి ఆధ్వర్యమున ఒంగోలు - శ్రీశైలం సరాసరి బస్సు నడుపబడుచున్నది.

ఒంగోలువద్ద ఉదయం 6-15 బస్సు బయలుదేరి శ్రీశైలం 11-30 గంటలకు చేరును. మరల అదే బస్సు తిరిగి 1-00 బయలుదేరి ఒంగోలు రాత్రి 7-30 కు చేరును. వచ్చే నెల నుంచి రెండవబస్సు ప్రారంభింపబడునట.

కందిపప్పు కల్తీ చేసినందులకు 6 నెలలశిక్ష;రు 2000 బుజరిమానా

ఒంగోలు అదనపు మునసబు మేజస్ట్రేటు శ్రీ వి దశరథరామిరెడ్డి ఆహార ధాన్యముల చట్టము క్రింద. యీనెల 6వ తేది తూనుగుంట శేషయ్య అనువ్యక్తికి 6 నెలలు శిక్ష; రు. 2000 లు జరిమానా విధించుచూ తీర్పు చెప్పినారు.

స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ యస్ బి యస్. లింగం యీ కేసు గత నెల 28 వ తేదీ పట్టుకొని ముద్దాయి వద్దనుండి కల్తీ చేయబడిన కందిపప్పు ఆధారముగా పుచ్చుకొని, కోర్టులో చార్జిషీటు దాఖలు చేసినారు.

ఈ ముద్దాయి ఏప్రిల్ నెల, 58 వ సంవత్సరములో యీ విధమైన కల్తీ కేసులోనే రు. 75/- లు జరిమానా చెల్లించినాడు. కల్తీచేయబడిన ఆహార ధాన్యములను పరీక్షించిన అధికారి, ముద్దాయి వద్ద కనుగొనబడిన కందిపప్పులో కారునుండి తీయబడినపసుపు పచ్చటి ద్రవ పదార్థపు రంగు కలుపబడియున్నట్లు తెలియచేసియున్నారు. మేజస్ట్రేటు శ్రీ దశరథరామిరెడ్డి తీర్పు చెప్పుచూ, పైచట్టము క్రింద ముద్దాయికి ఒక సంవత్సరము శిక్ష; రు.2000లు జరిమానా విధింపవలయునని యూ, కాని ముద్దాయి ఆ సమయమున వైద్య సాక్ష్య పొందుచున్న డాక్టరు సాక్ష్యం ఆధారమువలనమ, ఆయనవయస్సు ద్వారామా, యీ కేసులో ఆరు నెలలు సాధారణశిక్ష; రు.2000లు జరిమానా విధించబడినట్లు పేర్కొన్నారు.

—

సాలూరు తాలూకాలో మిడతల దండు

హైద్రాబాద్, నవం 8

సాలూరు తాలూకాలో నవంబరు 7 వ తేదీన మిడతల దండు ఒకటి కన్పించినట్లు విశాఖపట్నం నుంచి అందిన ఒక వార్తమంట్టి తెలుస్తున్నది. ఈ దండు మోసూరు కొండలపై తిరుగుతున్నట్లు గూడా తెలుస్తున్నది.

రాకపోకలు

మేడ్చల్‌కు 9వ తేదీ ఉదయము 10 గంటలకు రాష్ట్రోపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి వస్తున్నారు. ఊరేగింపు, టవున్ మునిసిపాలిటీవద్ద సన్మానసభ జరుగుతాయి. సాయంత్రము 8 గంటలకు ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాలలో సాంఘిక విద్యాశిక్షణ తరగతులకు శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవము జరుపుతారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి 12 వ తేదీరాత్రి బయలుదేరి విజయవాడవెళ్ళి అక్కడి నుంచి కైకలూరు వెడతారు. ఆయన గుడివాడ, హనుమకొండ, పార్కాల్, మునపురం, ఖమ్మములను దర్శిస్తారు.

చిన్న పరిశ్రమలు, ఎక్సైజు మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ తేదీ సాయంకాలం విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడతారు. ఆయన మళ్ళీ నవంబరు 14 ఉదయం హైద్రాబాదుకు వస్తారు. ఆయన మళ్ళీ నవంబరు 17 సాయంకాలం బయలుదేరి ఢిల్లీ వెళ్ళి అక్కడ వివిధ రాష్ట్రాల చేనేత సంస్థల ప్రతినిధులను కలుసుకుంటారు. రాష్ట్రఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డుల ప్రతినిధుల సమావేశములో పాల్గొనుటకై ఆయన జయపూర్ కూడా వెడతారు. ఆయన మళ్ళీ నవంబరు 22 ఉదయం హైద్రాబాదు వస్తారు.

సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం నవంబరు 10 మధ్యాహ్నం బయలుదేరి నకిరేకల్ వెడతారు. ఆమె మళ్ళీ నవంబరు 11 ఉదయము హైద్రాబాదు వస్తారు.

.....

సత్యప్రియునిపై అసత్యవాది అని ఆరోపణలు

ఒరిస్సాశాసనసభలో గందరగోళం

భువనేశ్వర్, నవం 8

ఈ వేళ గందరగోళ పరిస్థితిలో ఒరిస్సా శాసన సభ గంటన్నర సేపు వాయిదా వేయబడింది. ఒకమంత్రిపై తేలిన రెండు ప్రివిలేజ్ తీర్మానాల్ని స్పీకర్ అనుమతించనందున ప్రతిపక్షాలవారు పాయింటాఫ్ ఆర్డర్లు తెస్తూ బల్లలు మోగిస్తూ అల్లరిని సృష్టించిన స్థితిలో స్పీకర్ పండిత నీలకంఠదాస్ అసెంబ్లీని వాయిదావేశారు. భువనేశ్వర్ పరిపాలనను గురించిన ఒక ప్రకటనను అబద్ధాలతో నింపినట్లు ఆ శాఖ మంత్రి శ్రీ సత్యప్రియ మహంతిపై ఒక కమ్యూనిస్టు సభ్యుడు మరో పి. ఎస్. పి. సభ్యుడు సభా హక్కుల తీర్మానాలు తెచ్చారు.

ప్రకటన

హైద్రాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోనూ, సికింద్రాబాద్‌లోని కె. ఇ. ఎం. ఆసుపత్రిలోనూ, వరంగల్‌లోని ఎం. జి. ఎం. ఆసుపత్రిలోను జనరల్ నర్సింగ్‌లో శిక్షణపొందదానికై స్త్రీలనుంచి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను దిగువ సంతకముచేసినవారు 1960 డిసెంబర్ 8వ తే